18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 21 జనవరి 2025 | పేజీలు 14





షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ

# పూర్తి సమాచారాన్ని అందించాలి




- ప్రభుత్వం అమలు చేసిన, చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను శాఖల వారిగా సమర్పించండి
- ఉమ్మడి జిల్లా అధికారుల సమీక్షలో ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఆదేశం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా సోమవారం అనంతపురము జిల్లాలో పర్యటించారు. తొలుత ఆయన ఆర్.అండ్.బి అతిథి గృహంకు చేరుకోగా అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి, శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కపుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు.

మిగతా 03

## బదిలీపై వెళ్లిన ఉద్యోగుల సంతకాల ఫోర్జరీలో ఘనుడు

**గత ప్రభుత్వ ఐదేళ్లలో రూ.15 కోట్ల ఆస్తుల పోగు**

**కూటమి ప్రభుత్వం వచ్చిన నేటికీ అవే అక్రమ వసూళ్లు**

**అధికారి తీరుపై విసుగెత్తిపోయిన సింగనమల ప్రజానీకం**

**తప్పులు చేసినా చర్యలు లేకుండా ఉన్నతాధికారులకు కాసుల ఎర**

ఇది ఓ ఈవోఆర్డీ అవినీతి బరితెగింపు వ్యవహారాలు

# అధికారే అవినీతి జలగ!




Payment Pending
Purpose: Building construction godown fee in syno 47,48,49,50&51 gandlapadu
Remitter's Name & Address: R VaraLakshmi
Amount Rs: 55780.00
Amount in words Rs: Fifty five thousand seven hundred eighty only
GANDLAPADU GRAMAPANCHAYAT
19 DEC 2024
SBI CASH / TRANSFER

తప్పుడు సంతకాలతో బిల్డింగ్ గోడౌన్ పర్మిషన్ ఇలా

**యల్లనూరు, మేజర్ న్యూస్:**

**ఒక్క సంతకం ఫోర్జరీతో రూ, 2.10 లక్షలు అక్రమార్జన**

అవును మీరు వింటున్నది నిజమే. ఈ అవినీతి అధికారి జలగ. సింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలం పంచాయతీ కార్యదర్శి గా రామ్మోహన్ అనే ఉద్యోగి పనిచేసి అక్కడ నుండి బదిలీపై 03-04-2024 వెళ్ళిన తర్వాత

మిగతా 4లో

విచ్చలవిడిగా డబ్బు సంపాదన. ఉన్నత అధికారులు, దర్యాప్తు, నిఘా సంస్థల అధికారులన్న లెక్కలేనితనం. ఎన్ని తప్పులు చేసినా, చేయకూడని పనులు ఎన్ని చేసినా తనను ఎవ్వరూ ఏమీ చేయలేరు అనే అహం. వెరసి ఆఖరికి ఆ ప్రాంతంలో బదిలీపై వెళ్లిన అధికారుల సంతకాలను కూడా ఫోర్జరీ చేస్తున్న ఘనుడు. గత ప్రభుత్వ ఐదేళ్లలోనే రూ. 15 కోట్లకు మించిన ఆస్తులు పోగు చేశాడంటే ఈ అధికారి ఏ స్థాయిలో అవినీతి జలగగా అవతారం ఎత్తాడో మీరే అర్థం చేసుకోండి. ఆ అధికారి పనిచేసిన చోటల్లా కింది స్థాయి సిబ్బందిని సైతం ఓ జలగలా పీల్చి పిప్పి చేసి ఛీ "కొట్టించుకున్నాడని తెలిసింది. ఆ అధికారి అవినీతికి కింది స్థాయి సిబ్బంది ఎవరు వంత పాడకున్నా వారిపై ఒక రకమైన పెత్తనం చెలాఇస్తాడని తెలిసింది. ఇలా ఈ అధికారి ఆగడాలు, అవినీతి బరితెగింపు వ్యవహారాలు చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మానదు. ఈ అధికారి వెదజల్లే అక్రమ కాసులకు ఉన్నతాధికారులు సైతం జీ హుజూరు అనాల్సిందే అనే స్థాయికి ఈయన చేరుకోవడం విశేషం.



గైర్హాజరైన కానిస్టేబుల్ అభ్యర్థులకు

## నేడు దేహదారుఢ్య పరీక్షలు

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలో గత నెల 30 వ తేదీ నుండీ జరుగుతున్న కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలకు వివిధ కారణాలతో గైర్హాజరైన అభ్యర్థులకు మరియు హాజరయ్యి ఎత్తు, ఛాతి కొలతలు, తదితర అంశాలలో అప్పీలు చేసుకున్న అభ్యర్థులకు ముగింపు రోజైన మంగళవారం అవకాశం కల్పిస్తున్నామని జిల్లా ఎస్పీ పీ.జగదీష్ తెలియజేశారు. ఈనెల 21 వ తేదీ ఆఖరు రోజు అని... ఇప్పటి వరకు గైర్హాజరైన మరియు అప్పీలు చేసుకున్న అభ్యర్థులు తప్పకుండా మంగళవారం రావాలని ఎస్పీ సూచించారు.

**యథావిధిగా పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుఢ్య పరీక్షలు :** జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుఢ్య పరీక్షలు సోమవారం యథావిధిగా కొనసాగాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ దగ్గరుండి సిసికెమేరాల పర్యవేక్షణలో పారదర్శకంగా కొనసాగాయి. ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్టేట్

మిగతా 3లో




## దోమలతో సహవాసం

**పురుగులు ఎలుకలు ఆసుపత్రి పెంపుడు జంతువులు**

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

**మామూళ్ల మత్తులో తూగుతున్న వైనం**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దోమలతో సహవాసం చేస్తున్న వైనం రోగుల పరిస్థితి దయనీయంగా మారింది. పెస్ట్ కంట్రోల్ విభాగం అవినీతి మయంగా మారి ఆసుపత్రి వ్యవహారాన్ని పూర్తిగా గాలికి వదిలేశారు. ప్రతిరోజు ఉదయం దోమల నివారణ పురుగులు పాములు ఎలుకల సంచరించేందుకు వీలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం వాటిని కనీసం కూడా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. మామూళ్ల మత్తులో తూగుతున్న అధికార యంత్రాంగం ఇలాంటి వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతోనే ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న అవినీతి అంతా ఇంతా కాకుండా మారింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పురుగులు దోమలు, పాములు ఎలుకల సంచారం అధికంగా మారి ఆసుపత్రిలోని

మిగతా 2లో



## 5 కిలోల గంజాయి స్వాధీనం..

**9 మంది నిందితులు అరెస్ట్**

**కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి**

కదిరి, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ వి.రత్నకు రాబడిన సమాచారం మేరకు నంబులపూల కుంట మండల కేంద్ర సమీపంలోని సోలార్ ప్లాంట్‌కు వెళ్లే దారిలో గంజాయిని తీసుకొస్తున్న 9 మందిని కదిరి రూరల్ సీఐ నాగేంద్ర, ఎస్ఐ వలిబాషా లు అరెస్ట్ చేసినట్లు కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు. సోమవారం పట్టణంలోని కదిరి రూరల్ సీఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు. పుంగనూరుకు చెందిన బాలాజీ అనే వ్యక్తి

మిగతా 2లో

రోడ్డు విస్తరణలో

## వెనకడుగు వేసేదేలేదు..

**బాధితులను తగిన న్యాయం చేస్తాల**

**బీసీసీ రోడ్డుపై పర్యటించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

పామిడి. మేజర్ న్యూస్ : పట్టణంలోని బీసీసీ రోడ్డు విస్తరణలో వెనుకడుగు వేసేదేలేదని గుంతకల్లు శాసన భ్యులు గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. పట్టణంలోని గుత్తిరోడ్డు కరెంట్ ఆఫీస్ నుంచి ప్రభుత్వాసుపత్రి వరకూ బీసీసీ రోడ్డుకు ఇరువైపులా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సోమవారం పాదయాత్ర నిర్వహించారు. పామిడి పట్టణానికి ఎంతో అవసరమైన బీసీసీ రోడ్డు విస్తరణలో రాజకీయంగా తనకు నష్టం వాటిల్లినా అభివృద్ధి కోసం భరించేందుకు సిద్ధమేనని తేల్చిచెప్పారు. ఆర్తం స్థలంలోని అర్హులైన నిరుపేదలందరికి మూడు సెంట్లు ఇళ్ల స్థలాన్ని కేటాయించి ఇళ్లు నిర్మిం: చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రోడ్డు విస్తరణతో వ్యాపారాలు మరింత



అభివృద్ధి చెందుతాయని ఆయన సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డును విస్తరించడం ఖాయమన్నారు. ఇందులో ఎవరికీ డబ్బులు ఇచ్చి మోసపోవ ద్దని సూచించాను. పట్టణంలో ప్రభుత్వ అతిథి గృహం నిర్మాణంకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచించారు.

**ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి కృషి**

ఎంతో విలువైన ఆర్టీసీ బస్టాండ్ స్థలం డంప్ యార్డును తలపిస్తోందని ఆర్టీన్ ఐస్లాండ్ అభివృద్ధికి కృషి చేస్తానని గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు.

04

## యలగల వంక గ్రామంలో మొదలైన శ్రీ కొల్లాపురమ్మ గ్రామ దేవత జాతర



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యలగల వంక గ్రామంలో శ్రీ కొల్లాపురమ్మ గ్రామ దేవత జాతర సోమవారం ప్రారంభమైంది. స్వస్తిశ్రీ క్రోది నామ సంవత్సరం పుష్యమాసం బహుళ సప్తమి సోమవారం గ్రామంలో వెలిసిన శ్రీ కొల్లాపురమ్మ జాతర మహోత్సవం కార్యక్రమాలు ఉదయం నుంచి శ్రీ కొల్లాపూరమ్మ దేవతకు పూజా కార్యక్రమాలతో గ్రామ దేవత మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాత్రి 1:00కు శ్రీ కొల్లాపూరమ్మ దేవతకు పోతు బలిప్రధానము, మహా పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మంగళవారం ఉదయం అమ్మవారి జాతర నిర్వహించబడినని గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు మరియు భక్తులు తెలిపారు.

## ఐసిడిఎస్ చిల్డ్రన్ హోమ్‌ను పరిశీలించిన పర్యవేక్షణ అధికారులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిదిలో ఉన్న ఆర్‌డిటి హోమ్‌ను చిల్డ్రన్ హోరీం లను జిల్లా పర్యవేక్షణ కమిటీ అధికారులు మంజునాథ ఫారుక్ బాషా సోమవారం పరిశీలించారు. ఆర్డిటి హోమ్ చిల్డ్రన్ హోంల పర్యవేక్షణలో భాగంగా ప్రస్తుతం ఆయా హోంల పనితీరు, రికార్డుల నిర్వహణ తదితర అంశాల గురించి నిశితంగా పరిశీలించినట్లు వారు తెలిపారు. బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం చిల్డ్రన్ హోరీం రిజిస్ట్రేషన్ కొరకు దరకాస్తు చేసుకున్న నేపథ్యంలో ఈ పర్యవేక్షణ జరిగింది అన్నారు. చిల్డ్రన్ హోరీంలో డాక్యుమెంట్స్ మరింత మెరుగు పరుచుకోవాలని సూచించినట్లు తెలిపారు. పర్యవేక్షణ అనంతరం చిల్డ్రన్ హోరీం ల పనితీరు, యాజమాన్యం, డాక్యుమెంట్స్ నిర్వహణ మౌళిక వసతులు తదితర అంశాలపై తుది నివేదికను జిల్లా కలెక్టర్ కు పర్యవేక్షణ కమిటీ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షణ టీమ్ కన్వీనర్ ఫరుకు భాష, జిల్లా పర్యవేక్షణ అధికారి కో కన్వీనర్ ఆర్ మంజునాథ్, ఫరూక్ బాషా జిల్లా ప్రొబేషన్ అధికారి (డిపిఒ),లక్ష్మీ ప్రసన్న సీడీపీఓ కనేకల్ ప్రాజెక్ట్ వెంకటేశ్వరి ప్రొటెక్షన్ అధికారి ఎల్పిపిఓ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ లేఔట్లలో రిజిస్ట్రేషన్ నిలువరించండి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లత్తవరం గ్రామపంచాయతీ పరిధిలో అనధికారికంగా లే అవుట్లు వేసి, అక్రమంగా క్రయవిక్రయాలు జరుగుతున్నాయని, వాటి రిజిస్ట్రేషన్లు నిలువరించాలని మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప, మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, విఆర్ఓ షేక్షావలి ఉరవకొండ సబ్ రిజిస్ట్రార్ దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ ను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. లత్తవరం గ్రామపంచాయతీ పరిధిలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనాధికారికంగా లేఅవుట్ వేసి స్థలాల క్రయవిక్రయాలు జరుపుతున్నారని తెలిపారు. అలాంటి లేఔట్ స్థలాలను రిజిస్టర్ చేయకుండా నిలువరించాలని కోరారు. అహుడ నియమ నిబంధనల మేరకు రుసుము చెల్లించుకుని రిజిస్ట్రేషన్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం.ఆశిర్‌బాబు, గ్రామ సర్వేయర్ సురేంద్ర పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రామ దేవరల కార్యక్రమాన్ని నిర్వహించాలి : కూడేరు సిఐ రాజు



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలో కడదరగుంట, ముద్దలాపురం, ఉదిరింపుకొండ, గ్రామాలలో గ్రామదేవర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది కాబట్టి, దేవర కార్యక్రమాలకు వివిధ గ్రామాల నుండి వచ్చే బంధుమిత్రులు గ్రామాలలో వచ్చి ఉంటారని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఊరు దేవర కార్యక్రమాన్ని ఆయా గ్రామాల పెద్దలు ప్రజలు తగు జాగ్రత్తలతో ప్రశాంతమైన వాతావరణంలో సంతోషముగా గ్రామ దేవర కార్యక్రమాలను విజయవంతం చేసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలను కూడేరు సిఐ రాజు, వారి సిబ్బంది ప్రజలను కోరారు.

## పశువుల ఆరోగ్యం, ఉత్పాదకత మెరుగుపర్చడమే లక్ష్యం

### చిన్న ముష్టూరులో పశు ఆరోగ్య శిబిరం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా గ్రామాల్లో పశువులకు ఎలాంటి వ్యాధులు సోకకుండా, వాటి ఉత్పాదకతను మెరుగుపరిచేందుకు పశువైద్య శిబిరాలు తోడ్పాటు అందిస్తాయని, పశుపోషకులు పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వెంకటేష్ , ఏడి డాక్టర్ పెద్దన్న, వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య అన్నారు. సోమవారం మండలంలోని చిన్న ముష్టూర్ గ్రామంలో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వెంకటేష్, డాక్టర్ శ్రీవిద్య తో కలిసి పశు ఆరోగ్య శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 జనవరి 20 నుంచి 2025 జనవరి 31 వరకు అన్ని గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు గుర్తు చేశారు. పశువుల్లో వ్యాధులను నియంత్రించి ఖర్చులు తగ్గించుకోవడం కోసం పశుసంవర్ధక శాఖ జిల్లా వ్యాప్తంగా పశు ఆరోగ్య శిబిరాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్య శిబిరానికి పశుపోషకులు 35 పశువులను తరలించగా అందులో 15 గర్భకోశ వ్యాధి కలిగిన పశువులకు వైద్యం అందించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా 320 గొర్రెలకు నట్టల నివారణ, మరో 280 గొర్రెలకు, టీకా లు వేసినట్లు చెప్పారు. 48 దూడలకు నట్టల నివారణ టీకాలు వేసినట్లు వెల్లడించారు. పశు ఆరోగ్య శిబిరాలకు హాజరైన రైతులు, పశుపోషకులు, గొర్రెలు, మేకల కాపరులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సదుపాయాలపై పశుసంవర్ధక డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వెంకటేష్, డాక్టర్ శ్రీవిద్య అవగాహన కల్పించారు. గోకులం, బహువార్షిక పశుగ్రాస క్షేత్రాలు, పశు బీమా, రాయితీ, పశు కిసాన్, క్రెడిట్ కార్డులు, సంచార ఆరోగ్య వాహనాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు నెట్టెం రాంబాబు, ఏడి డాక్టర్ పెద్దన్న, గ్రామ పశుసంవర్ధక సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దోమలతో సహవాసం

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రధాన విభాగాలలో ఎక్కడపడితే అక్కడ రంధ్రాలు ఏర్పాటు చేసి వాటికి నిలయంగా మారాయి. ఈ అంశానికి సంబంధించి నేటి దినపత్రిక సూర్య వరుసగా కథనాలను ప్రచురించిన అధికార యంత్రాంగంలో మాత్రం ఎలాంటి మార్పు రాకపోవడం గమనార్హం. ప్రభుత్వ పరిధిలో వీటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కనీసం ఆ దిశగా అడుగులు కూడా వేయకపోవడం దయనీయంగా మారుతుంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మామూళ్ల మత్తులో తూగుతున్న అధికార యంత్రాంగం ఉండడంతోనే ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ప్రధాన విభాగాలలో కనీసం ఎలాంటి జాగ్రత్తలను పాటించకుండా నెలనెలా వారికి బిల్లులను కట్టబెట్టే వ్యవహారాన్ని నడుపుతున్నారు. దీనికి ప్రధాన కారణం వారు నెల నెల అందిస్తున్న మామూళ్ల మత్తులో ఉండడంతో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న అవినీతికి చరమగీతం పాడే అధికారులే కరువయ్యారు. గత కొద్ది నెలల నుంచి ఇలాంటి పరిస్థితి నెలకొందని విమర్శిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగానే ఇలాంటి పరిస్థితి దాపురించిందని తీవ్రంగా మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులలో చలనం వచ్చి సంబంధిత ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా ముగిసిన జిల్లాస్థాయి పారా అథ్లెటిక్ ఛాంపియన్షిప్...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** స్పందన ఆర్గనైజేషన్, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ అనంతపురం ఆధ్వర్యంలో స్థానిక కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి పారా అథ్లెటిక్ చాంపియన్షిప్ 2025 ఘనంగా ముగిసింది. తొలుత ఒకటో పట్టణ ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. దాదాపు 150 మంది దివ్యాంగులు పాల్గొని తమ ప్రతిభ ప్రదర్శించారు. మొదటి రెండవ మూడవ రౌండ్లలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు మెడల్స్ అందజేశారు. జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచిన వారిని త్వరలో జరిగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు స్పందన ఆర్గనైజేషన్ ఫౌండర్ సీఈవో చరణ్ నందా, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ అనంతపురం అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి శ్రీనివాసులు, ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, రాజేశ్వరి తెలిపారు. కార్యక్రమంలో స్పందన ఆర్గనైజేషన్ సభ్యులు భాస్కర్ రెడ్డి, స్పందన మహిళా సాధికారత ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** జనవరి 21వ తేదీ (నేటి నుండి) 24 వ తేదీ వరకు మరియు 27 వ తేదీ నుండి 30వ తేదీ వరకు పట్టణంలో నిచంద్రబాబు నాయుడు పార్క్ లో ఉన్న 1వ సచివాలయంలో ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ దివాకరరెడ్డి సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటన లో తెలిపారు . 0 నుండి 5సం. లోపు పిల్లలు కొత్తగా ఆధార్ నమోదు చేసుకోవాలన్నారు. 5సం. పైబడి వారు ఆధార్ అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్ , మొబైల్ లింక్ చేసుకోవచ్చన్నారు. 60 సం. పైబడిన వారు బయోమెట్రిక్ అప్డేషన్ చేసుకోవాలన్నారు. అలాగే 2011 నుండి 2016 మధ్య ఎటువంటి ధృవపత్రాలు లేకుండా ఆధార్ నమోదు చేసుకున్నవారు తప్పనిసరిగా సంబంధిత ఆధారాలు చూపి ,అప్డేట్ చేసుకోవాలని ఆయన సూచించారు.

## 5 కిలోల గంజాయి స్వాధీనం..

▸▸ మొదటి పేజీ తరువాయి



ఎన్‌పీకుంట మండలానికి తీసుకొచ్చి ఎన్‌పీకుంట చెందిన ఆవుల మల్లికార్జున, శివ, రవి, నగేష్, ప్రశాంత్, పఠాన్‌జాఫర్, ఖలీల్‌లకు విక్రయిస్తాడని వీరంతా ఎన్‌పీకుంటతో పాటు చుట్టుప్రక్కల గ్రామాలలో విక్రయిస్తున్నారని తెలిపారు. సదరు నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుండి 5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొన్నట్లు డీఎస్పీ తెలిపారు. బాలాజీని విచారిస్తే అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతపల్లికి చెందిన అర్జున్ అనే వ్యక్తి నుండి తీసుకొచ్చి, ఎన్‌పీకుంటకు తీసుకొచ్చి, ఇక్కడ చిన్న చిన్న ప్యాకెట్లు చేసి విక్రయిస్తాడని తెలిపారు. ముద్దాయిలపై కేసు నమోదు చేసి, రిమాండ్ పంపనున్నట్లు తెలిపారు. ముద్దాయిలను అరెస్ట్ చేసిన సీఐ నాగేంద్ర, ఎస్ఐ తోపాటు పోలీస్ సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

### ప్రజలు సహకరించి.. సమాచారం అందించాలి.. డీఎస్పీ

కదిరి పట్టణంతో పాటు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని మండలాలు, గ్రామాల్లో ఎక్కడైనా గంజాయి విక్రయాలు, సాగు చేస్తుంటే ప్రజలు తమకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ శివనారాయణస్వామి కోరారు. ప్రజలు సమాచారం అందిస్తే తమకు నివారణ సులువు అవుతుందని పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ పేర్కొన్నారు.

## జయపురంలో భూములు రీ సర్వే ప్రారంభం - రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం జయపురం గ్రామం నందు రైతులు భూమి రీ సర్వే కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ జయపురం గ్రామం నందు రెవెన్యూ సిబ్బంది మూడు టీములుగా ఏర్పడి ఒక్కొక్క టీం 20 ఎకరంల వరకు రీ సర్వే ప్రారంభించడం జరిగిందని ఆయన తెలియజేశారు. రీ సర్వే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి ప్రసాద్, మండల సర్వేర్ సిబ్బంది, వీఆర్వోలు, సాకే గోపాల్, ఇమ్రాన్ ఖాన్, లింగారెడ్డి, ఎల్లమ్మ తదితరులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జనాభా దామాషా ప్రకారమే ఎస్సీవర్గీకరణ చేయాలి -వీసీకె



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జనాభా దామాషా ప్రకారమే ఎస్సీ వర్గీకరణ చేసి పార్లమెంట్ చట్టబద్దత కల్పించాలని సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వీసీకె పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్ వినతిపత్రం అందచేశారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీలకు ఇస్తున్న 15శాతం రిజర్వేషన్లను 27శాతంకు పెంచాలని, క్రిమిలేయర్‌ను రద్దు చేయాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని ఆయన కమిషన్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో వీసీకె నాయకులు కామక్కపల్లి మారెన్న, ఉరవకొండ గోపాల్, మారుతీ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

### గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం

**పామిడి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని గుంతకల్లు శాసనస భ్యులు గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెం టర్(సీహెచ్సీ)లో సోమవారం నిర్వహిం చిన డెవలప్మెంట్ కమిటీ ప్రమాణస్వీకా రోత్సవంకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. సభ్యులుగా ఎంపీడీఓ తేజోత్స్న, ఈఓ గోపాల్, చిలకల రాజగోపాల్, లక్ష్మిదేవి, శ్యామలను ఎన్నుకున్నట్లు ఎమ్మెల్యే జయరాం తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు, సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. రెగ్యులర్ గైనకాలజిస్టును నియమించేం దుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రోగులకు తాగునీటి కోసం ఆర్ఓ ప్లాంటు, డిజిటలైజేషనకు అవసరమయ్యే కంప్యూటర్లు, 108 షెడ్డు నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. 108 వాహనంను అందుబాటు లోకి



తీసుకువస్తామన్నారు. అలాగే ఆసుపత్రికి అవసర మయ్యే నియామకాల పట్ల ఉన్నతాధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధరమూర్తి, ఎంపీడీఓ తేజోత్స్న, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకరౌచౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్పురా, ఎంపీటీసీ మాజీ సభ్యులు జింకల సంజీవకుమార్, నల్లబోతుల శ్రీనివాసులు, జయ కుమార్, మాజీ కౌన్సిలర్లు చెన్నవరం మహబూబ్ బాషా, టీటీ రమణరావు, టీడీపీ ముస్లిం మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, ఎస్టీ కో ఆపరేటివ్ కార్పొ రేషన్ డైరెక్టర్ రమేష్నాయక్, మండల కన్వీనర్ ముసలిరెడ్డి, పట్టణాధ్యక్షుడు బొమ్మా మోహన్ కృష్ణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పూర్తి సమాచారాన్ని అందించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతరం నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ భవనంలో సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎస్సీ ఉప కులాల వర్గీకర ణకు సంబంధించి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్,ఉమ్మడి అనంతపురం జిల్లా అధికారులతో ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్రాజీవ్ రంజాన్ మిశ్రా సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ.. షెడ్యూల్ కులాల ఉపవర్గీకరణకు సంబంధించి ఆయా శాఖల వారీగా పూర్తి సమాచారాన్ని త్వరితగతిన కమిషన్కు సమర్పించాలన్నారు. ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, పూర్తి సమాచారాన్ని సకాలంలో సమర్పించాలన్నారు. జిల్లాలో ఆయా శాఖల ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలకు అమలు చేసిన, చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలను ఉపకులాల వారిగా సమాచారాన్ని అందించాలన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఎస్సీ ఉపకులాలకు సంబంధించిన జనాభా, ఉద్యోగుల వివరాలు, విద్య వివరాలు, అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు 2014-15 నుండి 2024-25 వరకు షెడ్యూల్ కులాల కు సంబంధించి ఇప్పటివరకు వారికి జనాభా



నిష్పత్తిలో అందిస్తున్న వివరాలతో కూడిన పిపిటిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏకసభ్య కమిషన్ కు షెడ్యూల్ కులాల వారి నుండి 237 విజ్ఞాపనలు అందజేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు ఏకసభ్య కమిషన్ శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రా వినతులు, అభ్యంతరాలు స్వీకరించారు. అనంతపురం జిల్లాకు చెందిన షెడ్యూల్ కులాల ప్రతినిధులు, ప్రజలు, ఉద్యోగులు, న్యాయవాదులు నుంచి వినతులను స్వీకరించారు. వినతులు స్వీకరణతో పాటు వారి అభిప్రాయాలు సైతం ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ విన్నారు. వీటిని పూర్తిగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని కమిటీ స్పష్టం చేసింది. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, అడిషనల్ ఎస్పీ డివి.రమణమూర్తి, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, డీఈవో ప్రసాద్ బాబు, వ్యవసాయ శాఖ,జెడిఉమామహేశ్వరమ్మ, డ్వామా పిడి సలీమ్ భాష, సాంఘిక సంక్షేమ శాఖ జెడి ప్రతాప్ సూర్య నారాయణ రెడ్డి, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఉమ్మడి సత్యసాయి జిల్లా వ్యవసాయ శాఖ, డ్వామా, డిఆర్డిఏ, డీఈవో, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, డిపిఓ, డిఎల్డిఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పొలం గట్టు హత్య కేసులో పరారైన వ్యక్తి అరెస్ట్

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పొలం గట్టు తగాదా హత్య కేసులో పరారైన హరిజన గంగప్ప ను సోమవారం అరెస్ట్ చేసినట్లు అర్బన్ సీఐ జయానాయక్ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాలు...మండలంలోని చదం గ్రామంలో గత డిసెంబర్ 10వ తేదీన భూమి గట్టు తగాదా విషయంలో దాయాదుల దాడిలో హరిజన గంగాధర గాయపడి , బళ్ళారి లో చికిత్స పొందుతూ డిసెంబర్ 11వ తేదీన మరణించాడు. గంగాధర మృతికి కారకులైన హరిజన శివ , హరిజన వంశీ , హరిజన సూర్య లను డిసెంబర్ 16 వ తేదీన అరెస్ట్ చేసి , రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. అయితే పరారీలో ఉన్న హరిజన గంగప్ప ను సోమవారం బళ్లారి రోడ్డు లోని మల్లాపురం ఆర్చ్ దగ్గర అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి హత్యకు ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు ఆయన వెల్లడించారు.

## తగ్గుపర్తి గ్రామంలో మొదలైన రీ సర్వే కార్యక్రమం... పాల్గొన్న తహశీల్దార్ షర్మిల



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో సోమవారం రీ సర్వే కార్యక్రమం తహసిల్దార్ షర్మిల ప్రారంభించారు. మండలంలో రీ సర్వే కార్యక్రమంలో భాగంగా పైలెట్ విలేజ్ కింద తగ్గుపర్తి గ్రామంలో సోమవారం నుండి రీ సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, తగ్గుపర్తి గ్రామ భూమి విస్తరణ 1226 ఎకరాలని, ఈ భూమిని సర్వే చేయుటకు 4టీంలు ఏర్పాటు చేయడం జరిగిందని ఒక్కొక్క టీం లో ఒక విఆర్ఓ ఇద్దరు విలేజ్ సర్వేర్లు ఒక విఆర్ఏ ఉంటారని వీరు ఒకరోజుకి 20 నుంచి 25 ఎకరాలు భూ రీసర్వే నిర్వహిస్తారని నాలుగు టీములు 80 నుంచి 100ఎకరాలు వరకు రీసర్వే చేపడతారన్నారు. సర్వే చేయుటకు వచ్చే వారం ముందే సంబంధిత రైతులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని గ్రౌండ్ ట్రుతనింగ్ లో భాగంగా రైతులు అనుభవంలో ఉండే భూములు ఎంత ఉంటే అంత తీసుకొని సర్వే చేస్తారని, గ్రౌండ్ వాలిడేషన్లో భాగంగా రైతు భూమికి సంబంధించిన దస్తావేజులు చూపించిన తర్వాత రీ సర్వే చేయడం జరుగుతుంది. వెట్రోరైజేషన్లో భాగంగా సాంకేతిక పరిజ్ఞానంలో నమోదైన భూములు రీ సర్వేలో సర్వే చేసిన భూములు కచ్చితంగా ఉంటే ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిటి సురేఖ, విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, వీఆర్ఏలు గ్రామ పెద్దలు వెంకట నాయుడు, రాధాకృష్ణ రైతులు పాల్గొన్నారు.

## కె.విజయ్కి ఎస్కేయూ డాక్టరేట్ ప్రదానం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో నివాసం ఉంటున్న విజయ్కు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాల యం డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈయన ఎస్కేయూ ఆచార్య కృష్ణకుమారి పర్యవేక్షణలో కరువు పీడిత అనంతపురం జిల్లా మున్సిపాలిటీ యొక్క శ్రామిక జనాభా స్థితిగతుల పై పరిశోధన చేసినందుకు గాను డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ క్రమంలో పలు జాతీయ అంతర్జాతీయ జనరల్స్ ను ప్రచురించారు. కె. విజయ్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఉమ్మడి జిల్లా చైర్మన్ గా పలు ఉద్యమాలు విజయవంతంగా నిర్మించడమే కాకుండా పరిశోధనలు చేసి పీహెచ్డీ పట్టా పొందడం పట్ల పలువురు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పరిశోధక విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## కుష్టు వ్యాధి గుర్తింపు సర్వే పక్కాగా చేపట్టాలి

### మోపిడి గ్రామంలో కుష్టు వ్యాధి ఇంటింటి సర్వే



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామంలో కుష్టు వ్యాధి బాధితులను గుర్తించేందుకు ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు పక్కగా నమోదు చేసుకోవాలని సిహెచ్ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ సూచించారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మోపిడి గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి కుష్టి వ్యాధి గుర్తింపు సర్వే నిర్వహించారు. గ్రామంలో సర్వే చేపట్టిన ఆశా కార్యకర్తలనుంచి సి హెచ్ ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు తమకు కేటాయించిన గృహాలను సందర్శించి కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. వాటిలో అనుమానస్పద కేసుల వివరాలను నమోదు చేసి వైద్యాధికారి కి రిఫర్ చేయాలని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో జరుగుతున్న ఎన్సిడిసిడి సర్వేను పర్యవేక్షించారు. అసంక్రమిత వ్యాధులను గుర్తించే ఈ సర్వేను వేగవంతం చేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఎంఎల్హెచ్పి ప్రియ హెబ్సిబా, ఏఎన్ఎం అనూష, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ఈసీ మెంబర్గా నియామకం...



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ఈసీ మెంబర్ గా అనంతపురం కు చెందిన సాకే శివశంకర్ నియమితులయ్యారు. విశాఖపట్నంలో ఆదివారం రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్షుడిగా యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ రాజు, కోశాధికారిగా డా. రుద్రా రెడ్డి ఎంపికయ్యారు. ఈ. సి. మెంబర్ గా మన అనంతపురం జిల్లా హ్యాండ్ బాల్ సంగ కార్యదర్శికీ ఈ అవకాశం దక్కింది. జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ సభ్యులందరూ సాకే శివ శంకర్ శుభకాంక్షలు తెలియజేశారు.

## చికిత్స పొందుతూ వివాహిత మృతి



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతూ నగరానికి చెందిన యాస్మిన్ (30) అనే వివాహిత సోమవారం ఉద యం మృతి చెందింది. గత పది రోజుల క్రితం సూపర్ వాస్మోల్ తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఆమెను గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఆమెకు మెరుగైన వైద్య సేవలు అవసరమని అత్యవసర వైద్య విభాగంలో చేర్చి వైద్య పరీక్షలను చేసిన ఫలితం దక్కలేదు. ఆమె ఎనిమిదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకొని నగ రంలో నివాసం ఉంటున్నారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

## ఆసుపత్రిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గుర్తు తెలియని వృద్ధుడు చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మృతి చెందాడు. అతని వద్ద లభించిన ఆధార్ కార్డు ప్రకారం అతని పేరు గుజ్జల అప్పయ్య గా గుర్తించారు. గార్లదిన్నె మండలంలోని పాపినే పాల్యం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అయితే ఈ అంశానికి సంబంధించి వారి కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో మృతదేహాన్ని మార్చురీ గదిలో భద్రపరిచారు. తగిన ఆధారాలతో వస్తే వారికి మృతదేహాన్ని అప్పగించడం జరుగుతుందన్నారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఉద్యోగి అనుమానాస్పద మృతి



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి లో ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న అనిల్ (27) అనే ఉద్యోగి అనుమానా స్పద స్థితిలో మృతి చెందాడు. గార్లదిన్నె మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన అతను నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఆదివారం ఉదయం విధుల నిమిత్తం వచ్చాడు. అక్కడే ఉంటూ రాత్రి కూడా విధులు నిర్వహించాడు. అయితే ఉదయం ఎనిమిదిన్నర గంటల సమయంలో అతను మృతి చెందాడని అతని భార్య భారతికి ఆసుపత్రి వర్గాలు తెలియజేశాయి. తన భర్త ఎలా మృతి చెందాడు అని వారిని ప్రశ్నించగా వారు కుప్పకూలి మృతి చెందినట్లు తెలిపారు. దీంతో తన భర్త మృతి పై అనుమానం ఉందని మృతదేహాన్ని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించాలని కోరారు. ఈ అంశానికి సంబంధించి టూ టౌన్ పోలీసులకు వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గైర్హాజరైన కానిస్టేబుల్ అభ్యర్థులకు నేడు దేహదారుఢ్య పరీక్షలు

▸▸ మొదటి పేజీ తరువాయి

లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డ్ నియమ నిబంధనలకు అనుగుణంగా... సాంకే తిక పరిజ్ఞానం ఉపయోగించి పకడ్బంధీగా దేహధారుఢ్య పరీక్షల నిర్వహిం చారు. స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానంలో వేకువజామునే హాజరయిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు పరిశీలన అనంతరం ఎత్తు, ఛాతి కొలతలు ఆతర్వాత 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు మరియు లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.

## ప్రారంభమైన ఉచిత పశు వైద్య శిబిరాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అంకంపల్లి మరియు కోనంపల్లి గ్రామాల్లో సోమవారం పశు వైద్య సిబ్బంది పశు ఆరోగ్య శిబిరాలు డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పశువైద్య సిబ్బంది రెండు గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. రెండు గ్రామాలలో సాధారణ చికిత్స చేసిన పశువుల సంఖ్య-201, చికిత్స చేసిన గుడ్డుమూత పశువుల సంఖ్య-20, కృత్రిమ గర్భధారణ చేసిన పశువుల సంఖ్య-08, చూలు పరీక్షలకు నిర్వహించిన పశువుల సంఖ్య-23, నట్టల నివారణ మందులు త్రాపిన పెద్ద పశువుల సంఖ్య-522, దూడల 68, గొర్రెలు మరియు మేకల సంఖ్య 1442, వ్యాధి నివారణ టీకాలు వేసిన జీవాల సంఖ్య-1087, లబ్ధి పొందిన రైతుల సంఖ్య-224. ఈ పశు ఆరోగ్య శిబిరాలు లో ఆవులు,గేదెలు,ఎద్దులలో కూడా ఉచితంగా నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగింది. తద్వారా పాడి పశువుల్లో పాల ఉత్పత్తి మరియు పునరుత్పత్తి సామర్థ్యం పెరిగి రైతు ఆర్థికంగా లబ్ధి పొందుతారని, ఎద్దులలో ఆరోగ్యం మెరుగుపడి పని చేసే సామర్థ్యం పెరుగుతుందని, దూడలలో నట్టల ద్వారా వచ్చేటటువంటి వ్యాధులు నివారించబడి త్వరగా పునరుత్పత్తికి వస్తాయి. చూలు పరీక్షలు చేసి చూడి నిలవని పశువులకు చికిత్స చేయడం జరిగిందని పశువైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు నరేంద్ర చౌదరి, ఈశ్వర్, శ్రీనివాస్ పశువైద్య సిబ్బంది మారుతి, విజయ్ కుమార్, అనిల్ కుమార్, చంద్రశేఖర్, సుధాకర్ నాయక్, ఎర్రి స్వామి, అశోక్, మారుతి, మజ్జిగ ఎర్రి స్వామి, రవితేజ, వంశీకృష్ణ, సుదర్శన్ రవికుమార్, పూర్ణిమ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు...
### ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి
### ఉరవకొండ పంచాయితీ కార్యదర్శి గౌస్ సాహెబ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ వినియోగాన్ని సమూలంగా తగ్గించి, పర్యావరణాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఉరవకొండ పంచాయితీ కార్యదర్శి గౌస్ సాహెబ్ పిలుపునిచ్చారు. పంచాయతీ కార్యదర్శి ఆదేశాల మేరకు సిబ్బంది సోమ వారం ప్లాస్టిక్ కవర్ల నియంత్రణపై పట్టణంలో పలు దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 మైక్రాన్స్ కంటే తక్కువ ఉండే ప్లాస్టిక్ కవర్లను వినియోగించే దుకాణదారులపై చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. ఆ దిశగా పలు దుకాణాలను తనిఖీ చేసి 50 మైక్రా న్స్ కంటే తక్కువ ఉన్న దుకాణాలను గుర్తించి కవర్స్‌ను జప్తు చేసి, అలాంటి దుకాణదారులకు జరిమానాలు విధించినట్లు చెప్పారు. కిరాణా దుకాణాలు, తోపుడు బండ్లు, ఇతరత్రా అంగళ్లలో ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని, ఇందుకు దుకాణదారులతోపాటు వినియోగదారులు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ కోరుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీసిబ్బంది, మేస్త్రీలు పాల్గొన్నారు.

## లఘుచిత్రం నిర్మాణం పోస్టర్ ఆవిష్కరించిన ఎండీ నాగభూషణం




**అనంతపురం, విద్య మేజర్ న్యూస్ :** నగరంలోని అనంతపు రం ఫిల్మ్ సొసైటీ కార్యాల యంలో అధ్యక్షులు రషీద్ బాషా ఆధ్వర్యంలో 7వ వార్షికో త్సవం సందర్భంగా లఘు చిత్రాల పండుగ పోస్ట ర్‌ను మాశినేని గ్రాండ్ హోటల్ లో విడుదల చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేహెచ్ ఫౌండేషన్, ఆర్ఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ నాగభూషణం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురం ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వార్షికోత్సవం సందర్భంగా లఘు చిత్రాల ఉత్సవం ఆరు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా 28, 29వ తేదీల్లో జరిగే శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఔత్సాహిక కళాకారులు, లఘుచిత్రాల డైరెక్టర్లు, కొరియోగ్రాఫ ర్లు, వారి యొక్క టాలెంట్‌ను నిరూపించుకునేం దుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. జిఎంఎస్ గ్యాలరీ నిర్మాత జీఎం సురేష్ 50 వేల రూపాయల బడ్జెట్‌తో లఘుచిత్రం నిర్మించే అవకాశం కల్పించునట్లు తెలిపారు. అలాగే మీరు నిర్మించిన లఘు చిత్రాలకు కాంపిటీషన్, నాన్ కాంపిటీషన్ బహుమతులు 18రకాల కేటగిరిలలో ఇవ్వడం జరుగుతుం దని తెలియజేశారు. ఇందుకు ఆసక్తి గలవారు వారి యొక్క లఘుచిత్రాల ను వాట్సాప్ ద్వారా ఈనెల 25వ తేదీ లోపల పంపాలని నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాలకు అనంతపురం ఫిలిం సొసైటీ అధ్యక్షులు రషీద్ బాషా (9676350681, 72880 22467)ను సంప్రదించాలని కోరారు.

# కరవు జిల్లాలో తేజ విద్యాసంస్థల విశేష సేవలు...

### తేజ అకాడమీ ద్వారా ఉచిత డీఎస్సీ తరగతులు అభినందనీయం..

**డి ఈ ఓ ప్రసాద్ బాబు, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి..**

**త్వరలో ఏపీ కానిస్టేబుల్ మెయిన్స్ కు ఉచిత శిక్షణ...**

**పేద మధ్య తరగతి విద్యార్థులకు తేజ కళాశాలలో ఉచిత అడ్మిషన్లు**

**తేజ అకాడమీ డైరెక్టర్ తేజశ్వర్ రెడ్డి**





**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాలో తేజ విద్యాసంస్థలు విశేష సేవలు అందిస్తుండడం అభినందనీయమని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రామసుబ్బారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక రఘువీరా టవర్స్ తేజ అకాడమీలో ఉచిత డీఎస్సీ కోచింగ్ ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో ప్రసాద్ బాబు, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్థిక స్థోమత లేక ఎంతోమంది సరైన కోచింగ్ తీసుకోలేకపోతున్నారని ఇలాంటి తరుణంలో తేజాకాడమీ ఉచిత క్లాసులు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే సబ్జెక్టు పై అవగాహన చిత్తశుద్ధి దృఢసంకల్పం ఉండాలని సూచించారు. పోటీ పరీక్షల్లోనే కాకుండా తేజ జూనియర్ కళాశాలలో కూడా ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు ఉచితంగా అడ్మిషన్లు ఇస్తున్న డైరెక్టర్ రెడ్డిని అభినందించారు. అనంతరం పోటీ పరీక్షలను ఎలా ఎదుర్కోవాలో తేజ అకాడమీ చైర్పర్సన్ ఉమాదేవి, బయాలజీ ఫ్యాకల్టీ శివరామకృష్ణ వివరించారు. ఈ ఉచిత తరగతులకు 500 మందికి పైగా అభ్యర్థులు హాజరు కావడం విశేషం.

**త్వరలో ఏపీ కానిస్టేబుల్ మెయిన్స్కు శిక్షణ**

పేద అభ్యర్థుల కోసం త్వరలోనే ఏపీ కానిస్టేబుల్ మెయిన్స్కు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తేజ అకాడమీ డైరెక్టర్ జి.తేజేశ్వర్రెడ్డి తెలిపారు. అభ్యర్థులు తమ అకాడమీలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా పేద, మధ్య తరగతి విద్యార్థులు, టెన్త్ 550కి పైన మార్కులు సాధించిన వారికి ఆర్థిక ఇబ్బందులు రాకుండా ఉండేందుకు తేజ జూనియర్ కళాశాలలో ఉచిత అడ్మిషన్లు ఇస్తున్నామన్నారు. తేజ జూనియర్ కళాశాల స్థాపించిన తర్వాత తొలి ఏడాదిలోనే ఇంటర్ స్టేట్ ర్యాంకులు సాధించినట్లు గుర్తు చేశారు. అంతకుముందు డీఈఓ, డీఎండబ్ల్యూఓలను తేజ అకాడమీ నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో తేజ అకాడమీకి చెందిన మౌనిక, ఫాతిమా, కస్తూరి, షంషాద్, వెంకట్రెడ్డి, వెంకటేష్ ప్రసాదెడ్డి, రజిత్, మధు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణలో వెనకడుగు వేసేదేలేదు..

▸▸ మొదటి పేజీ తరువాయి

అప్లిసీ బస్టాండ్ను పరిశీలించి చలించిపోయారు. చెత్తచెదా రంను చూసి అసహనం వ్యక్తంచేశారు. శిథిలా వస్థకు చేరుకున్న బస్టాండ్ ప్లాట్ ఫామ్. గదులను చూసి ఆవేదనకు గురయ్యారు. అనంతపురం ఆర్ఎంకు ఫోన్ చేసి ఆర్డీన్ ఇస్లాండ్ అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం నివేదికలు తయారు చేసి పంపా లని సూచించారు. అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించి అభివృద్ధినిక పాటుపడతానని హామీ ఇచ్చారు.

**డ్రైనేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి**

పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారిస్తామని గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. అందులో భాగంగా పోలీసు స్టేషన్ వద్ద పెద్ద కాలువ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అలాగే పోలీసు స్టేషన్ వద్ద కాలువకు ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో కూరగాయల తోపుడు బండ్లు పెట్టించి ట్రాఫిక్కు అంతరాయం కలుగకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ జగదీష్ ఫోన్లో మాట్లావారు జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించడంతో ఆనందం వ్యక్తంచేశారు. యూనియన్ బ్యాంక్ వద్ద కూడా పెద్దకాలువ అభివృద్ధి పనులు చేపట్టి ఒకవైపు డ్రైనేజీ వ్యవస్థను



పటిష్టం చేయడంతో పాటు ట్రాఫిక్ అం తరాయం కలుగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే పట్టణంలో. డ్రైనేజీ సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీవరమూర్తి, ఎంపీడీఓ తేజోత్స్న, ఆర్అండ్బి డీఈ సత్యనారాయణ, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్బీరా, ఎంపీటీసీ మాజీ సభ్యులు జింకల సంజీవకుమార్, నల్లబోతుల శ్రీనివాసులు, జయకుమార్, మాజీ కౌన్సిలర్లు వెన్నవరం మహబూబ్ బాషా, టీటీ రమణరావు, టీడీపీ ముస్లిం మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ. ఎస్టీ కో ఆపరేటివ్ కార్పొ రేషన్ డైరెక్టర్ రమేష్ నాయక్ మండల కన్వీనర్ ముసలిరెడ్డి, పట్టణాధ్యకుడు. బొమ్మా మోహన్ కృష్ణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారే "అవినీతి జలగ" !!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆయన సంతకాన్ని సైతం 27-12-2024లో ఫోర్జరీ సంతకం చేసి ఓ గోడౌన్ పర్మిషన్ ఇచ్చినందుకుగాను అక్షరాల 2.10 లక్షల రూపాయలు లంచం తీసుకున్నాడు అని తెలిసింది. ఈ విషయం కూసింత ఉన్నత అధికారులు ఆరా తీసినా ఈ అవినీతి జలగ అధికారి ఇట్టే దొరికిపోతాడు. అందుకు సంబంధించిన ఆధారాలు కూడా 'మేజర్ న్యూస్' పాఠకులందరికీ అర్థమయ్యే లా ఉన్నతాధికారుల దృష్టికి




తీసుకెళ్లాలా స్పష్టంగా పొందుపరుస్తున్నాము పరిశీలించగలరని మనవి.

**పనిచేసిన చోటల్లా వివాదాస్పదమే!!**

ఈ అవినీతి జలగ ఏ మండలంలో ఏ గ్రామానికి ప్రాతినిధ్యం వహించిన ఆ చోటల్లా వివాదాస్పదమే అని తెలిసింది. ఆయన కిందిస్థాయి సిబ్బందిని సైతం అక్రమ కాసుల కోసం పట్టిపీడించాడన్న విమర్శలు లేకపోలేదు. ఆఖరికి ఈయన పని తీరుపై పలు గ్రామాల్లో ప్రజలు సైతం విసుగెత్తిపోయారని తెలిసింది. అసలు ఈయన చేయాల్సిన పని ఏంటి చేస్తున్న పని ఏమిటి, పొం తన లేని విధులు నిర్వహిస్తూ అనధి కాలంలోనే కూడా పెట్టిన ఆ స్థిరాస్తులు ఎక్కడ ఉన్నాయి, ఈ అధికారి అవినీతికి వత్తాసు పలుకుతున్న ఆ ఉన్నతా ధికారులు ఎవరు, నిజంగానే ఈ అవినీతి జలగ నిఘా, దర్యాప్తు అధికారులు ఆయన వైపు దృష్టి పెట్టకుండా ఎర వేస్తున్నాడా అన్న ఎన్నో అనుమానాలకు నివృత్తి కలిగించేలా 'మేజర్ న్యూస్' బృందం మరో సాహసోపేతమైన కథనంతో పాఠకులు ముందుకు వస్తామని తెలియజేస్తున్నాము.


Gorantla,
02.01.2025

To
Mandal Parishad Development Officer,
Mandal Praja Parishad,
Gorantla.

Respected Sir,

I, Sri S.Rammohan Naidu Panchayat secretary Grade 3 transferred and posted to Palasamudram of Gorantla Mandal as per Proceedings R.C.No. 742/2024/A2(pts) Dated: 22.09.2024 of the District Ananthapuramu. I was released duty from AN of 04.10.2024. My wife was a Cancer patient and on the (04.10.2024) itself I took her to Yashoda Hospital, Hyderabad for treatment. Due to that it was late to duties. Hence I am joining duty as Panchayat Secretary of Palasamudram GP of Gorantla mandal on 02.01.2025.

NOTE : I have attached Cancer medical certificate of my wife.

Thanking you sir,

Yours faithfully
(S.Rammohan Naidu)
Panchayat Secretary
Palasamudram GP
Gorantla Mandal

బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ నాయుడు సంతకాన్ని ఫోర్జరీ ఇలా



## ఘనంగా అంకాలమ్మ, కుంటెమ్మల జాతర



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని కొండూరు రోడ్డులో వెలసిన అంకాలమ్మ, కుంటెమ్మ అమ్మవార్ల జాతర సోమవారం ప్రారంభమైంది. ఈ జాతర మూడు రోజుల పాటు ఎంతో భక్తిశ్రద్ధలతో భక్తులు నిర్వహిస్తారు. మొదటి రోజును పురస్కరించుకొని ఉరుములు, వాయు ద్యాలు, డీజే సౌండ్స్ మధ్య అమ్మవార్ల గ్రామోత్సవం అంగరంగ వైభవంగా జరిగిం ది. గ్రామంలో ప్రతి ఆలయంలోనూ కొబ్బరికాయలు సమర్పిస్తూ ఈ గ్రామోత్సవం సాగింది. రెండవ రోజు పాల పళ్ల విభాగము రాతిదూలం లాగుడు పోటీలు ని ర్వహిస్తున్నట్లు జాతర నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వృషభా లకు మొదటి బహుమతి రూ.30వేలు, రెండవ బహుమతి రూ.20వేలు, మూడవ బహుమతి రూ.15వేలు, నాల్గవ బహుమతి రూ.10వేలు, ఐదవ బహుమతి రూ.5వేలు, ఆరవ బహుమతి రూ.3వేలు, మూడవ రోజు న్యూ క్యాటగిరి విభాగం రాతి దూలం లాగుడు పోటీలలో గెలుపొందిన వృషభాలకు మొదటి బహుమతి రూ. 50వేలు, రెండవ బహుమతి రూ.40వేలు, మూడవ బహుమతి రూ.30వేలు, నాల్గవ బహుమతి రూ.20వేలు, ఐదవ బహుమతి రూ.10వేలు, ఆరవ బహుమతి రూ.5వేలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఇసుక డంప్ పరిశీలన



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : గనులు, భూగర్భ శాఖ జిల్లా అధికారి పెద్దిరెడ్డి, మండల తహసిల్దార్ దేవేంద్ర నాయక్, ఇతర అధికారులు సంయుక్తంగా సోమవారం మండలంలోని మర్రి కొమ్మ దీన్నే గ్రామంలో పర్యటించారు. గ్రామంలో నిల్వ ఉంచిన ఇసుక డంప్ ను పరిశీలించి మైనింగ్ సర్వేయర్ కొలత వేసి 5400 క్యూబిక్ మీటర్ల ఇసుక ఉన్నట్లు నిర్ధారించడం జరిగిందని తహసిల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూగర్భ, గనులు శాఖల అధికారులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ..



గుడిబండ మేజర్ న్యూస్:మండల పరిధిలో గల హిరేతుర్పి గ్రామంలో జరిగిన మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లా విద్యార్థులకు పతకాలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఇండియా తైక్వాండో సహకారంతో తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జనవరి 11,12 తేదీల్లో బాపట్ల జిల్లా రేపల్లెలో రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబరిచి 9 బంగారు, 2 రజతం 3 కాంస్య పతకాలు సాధించడం జరిగిందని టైక్వాండో శిక్షకుడు మనీంద్ర సోమవారం తెలియచేశారు. పోటీలలో బంగారు పత కాలు భవేష్, తమన్, యస్వంత్, సుశాంత్, ఈశ్వర్ మోక్షిత్, కుశ్వంత్ రెడ్డి, ప్రణవి, హేమశ్రీ, సుగ్రా ఫాతిమాలు మొదటి స్థానాల్లో నిలిచి సాధించగా, హర్షవర్ధన్ రెడ్డి, అశ్రత రజత పతకాలు, సాయి తన్వి, పూజ, జస్విన్ సాయి కాంశ్య పతకాలు సాధించారు. విజేతలను రాష్ట్ర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ, వెంకట్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్ :తాడిపత్రి పట్టణంలోని బండా మసీద్ సమీపంలోని పలు కాలనీలలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో పర్యటిస్తూ ప్రజలను పలకరిస్తూ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు, టిడిపి, జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎస్వీ కళాశాలలో వంతెన 7.0 ప్రారంభం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని జీసస్ నగర్ లో ఉన్న యస్వీ డిగ్రీ , పిజి కళాశాలలో సోమవారం వంతెన 7.0 ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలలో ఆవిష్కరణ, వ్యవస్థాపకతను పెంపొందించే ఏఐసి-ఎస్కేయూ మిషన్‌లో వంతెన 7.0 మరో మైలురాయిని సూచిస్తుందని , ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు వారి ఆలోచనలకు జీవం పోయడానికి మార్గం సుగమం చేస్తుందని తెలిపారు. ముఖ్య అతిధిగా హాజరైన ఏఐసీ-ఎస్‌కేయూ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొ.నాగ భూషణ్ రాజు మాట్లాడుతూ వంతెన 7.0 ప్రోగ్రామ్‌ను విజయవంతంగా ప్రారంభించినందుకు ఆనందంగా ఉందని ,ప్రోగ్రామ్ ను సులభతరం చేయడానికి అద్భుతమైన వసతి , సెమినార్ హాల్‌ను అందించడంలో ఉదారంగా మద్దతు ఇచ్చినందుకు ఎస్ వి డిగ్రీ కళాశాల యాజమాన్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 20 నుండి 31 వరకు వందన 7.0 కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఐదు ప్రతిష్టాత్మక విద్యా సంస్థలైన యస్వీ డిగ్రీ, పిజి కాలేజ్ (అనంతపురం), మల్లా రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (హైదరాబాద్), బాపట్ల ఇంజినీరింగ్ కాలేజ్ (బాపట్ల), తుంకూరు యూనివర్సిటీ (తుమకూరు), మరియు శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అనంతపురం) నుండి నలభై మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఏఐసీ-




ఎస్‌కేయూ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొ.నాగ భూషణ్ రాజు పట్టుదల , ఆవిష్కరణల ప్రాముఖ్యతను నొక్కిచెప్పడం ద్వారా ఆలోచనలను ప్రత్యక్ష ఉత్పత్తులుగా మార్చవచ్చని విద్యార్థులకు తెలియజేసారు. ఏఐసీ-ఎస్‌కేయూ సీఈవో డాక్టర్ సి.చంద్రమౌళి మాట్లాడుతూ వినూత్న ఆలోచనల చుట్టూ స్థిరమైన వ్యాపార నమూనాలను నిర్మించడంపై ఆచరణాత్మక సలహాలతో సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. మొదటి రోజు మార్కెట్ పరిశోధన, ధృవీకరణ కోసం కార్యాచరణ వ్యూహాలు సాధనాలపై ప్రోగ్రామ్ గణేష్ అయ్యర్ ద్వారా నిర్వహించారు. ఈ ప్రారంభ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఏ.వి ప్రసాద్ ,కళాశాల ఏఐసి కన్వీనర్ డా.యస్.రిజ్వానా బేగం, ఏఐసి-ఎస్కేయూ ఇంక్యుబేషన్ అసోసియేట్ డాక్టర్ పి. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పంట సాగుకు రైతన్నలు సమాయత్తం..

### రైతన్నలకు అండగా నిలుస్తాం...ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని శ్రీ రంగరాయల చెరువు ఆయకట్టు కింద పంట వరి పంట సాగుకు రైతన్నలు సమయాచిత్పం అవుతున్నారు. మండల వ్యాప్తంగా శింగనమల, గోవిందరాయానిపేట,సోదనపల్లి, నరసాపురం, శివపురం, సీ.బండమీదపల్లి, చక్రాయిపేట, పోతురాజుకాలువ, పెరువలి తదితర గ్రామాలలో చెరువు ఆయకట్ట కింద పంట పొలాలు ఉన్నాయి. రైతన్నలు తమ పంట పొలాలలో ఇప్పటికే కంపచెట్లను తొలగించుకొని పొలాలు దున్నుకొని నారు పోసుకొని వరి నాట్లు వేయడానికి సంసిద్ధంగా ఉన్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 4800 ఎకరాలకు పైగా రైతన్నలు వరి పంటను సాగు చేస్తున్నారు. కొంతమంది రైతులు ఇప్పటికే వరిసాగును ప్రారంభించారు. శింగనమల చెరువులో పంటకు సరిపడినంత నీరు ఉందని ఆయకట్టు రైతులు తెలియజేస్తున్నారు.

**సాగునీటి సమస్య లేకుండా చూస్తాం...ఎమ్మెల్యే శ్రావణిశ్రీ**

శింగనమల చెరువు ఆయకట్టు కింద పంట పొలాలకు, రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు. ఇప్పటికే పంటకు తగినంత నీరు చెరువులో ఉందని, ఒకవేళ నీరు సరిపోక పోతే హెచ్ ఎల్సీ అధికారులతో మాట్లాడి చెరువుకు నీటిని విడుదల చేస్తామని తెలిపారు. పంట సాగుకు నీటితో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని రైతులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వరిపంట పండిన అనంతరం రైతుల కోసం కూటమి ప్రభుత్వం పంట కొనుగోలు కేంద్రాలను ఎర్పాటు చేసి పంటను కొనుగోలు చేసేలా చూసుకుంటామని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రైతన్నలకు అండగా నిలుస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు.



# ఎన్ని ప్రభుత్వాలు మారినా..
# మెడికల్ శానిటేషన్ సెక్యూరిటీ గార్డుల తలరాతలు మారవా?

### - పెండింగ్‌లో ఉన్న 4 నెలల వేతనాలు తక్షణమే విడుదల చేయాలి....

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కార్మికుల విభాగంలో పనిచేసే శానిటేషన్, సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ లొ ఉన్న 4 నెలల వేతనాలు విడుదల చేయాలని, ఈఎస్ఐ ఈపిఐ కార్మికుల ఖాతాలో చెల్లించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టి,వారి డిపాజిట్లను నిలపాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 26 వేలు రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని, పని ఒత్తిడి తగ్గించాలని, శానిటేషన్, సెక్యూరిటీ గార్డులను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్లతో అనంతపురం నగరంలోని ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం దగ్గర సుమారు గంటపాటు ధర్నా కార్యక్రమం నిర్వహించి ధర్నా అనంతరం కలెక్టరేట్ లొ జేసీ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ




రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ జే రాజారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్.రాజేష్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి వి.కృష్ణుడు, ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మనోహర్,ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి నగర అధ్యక్షులు జి చిరంజీవి,ప్రధాన కార్యదర్శి వై.వెంకటేశ్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లమ్మ, మెడికల్ యూనియన్ నాయకులు ప్రశాంత్, శోభారాణి, భార్గవి, మంజుల, హమీద ధనలక్ష్మి, స్వరూప తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన సీసీ రోడ్ల పనులు ప్రారంభించిన మండల అధ్యక్షులు



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండల పరిధిలోని మెలవాయి పంచాయతీ నందు గల జక్కేపల్లి కదిరేపల్లి గ్రామాలలో నూతనంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన తెలుగు దేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఎం, లక్ష్మీనారాయణ, మెలవాయి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తాం : ఎమ్మెల్యే

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఆమె సోమవారం కొత్తచెరువు మండల పరిధిలోని బండ్లపల్లి పంచాయతీ నారాయణపురం గ్రామానికి చెందిన దేవినేని చిరంజీవి భార్య దేవినేని రాజేశ్వరి ఆదివారం అనారోగ్య కారణంగా మరణించడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సోమవారం వారి ఇంటి వద్దకు వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవలే అనారోగ్య కారణంగా మరణించిన కుంటిమద్ది లోకేష్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారి వెంట పలువురు కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

## వాహనాల తనిఖీ



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం పరిధిలోని సోమవారం బుక్కపట్నం ముదిగుబ్బ 342 ప్రధాన రోడ్డు నందు చెంద్రాయినిపల్లి గ్రామ సమీపంలో ఎస్సై కృష్ణమూర్తి ,సిబ్బందితో వాహనాల తనిఖీ నిర్వహించారు ఈ తనిఖీలో భాగంగా వాహనాలను ఆపి వాహన రికార్డులను తనిఖీ చేశారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా సీటు బెల్టు, హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## కదిరేపల్లి జక్కేపల్లి గ్రామాల్లో నూతన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండల పరిధిలోగల కదిరేపల్లి జక్కేపల్లి గ్రామాల్లో నూతన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు కన్వీనర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నో రకాల పనులకు శ్రీకారం చుట్టింది ఇందులో భాగంగా రోడ్ల అభివృద్ధికి చాలావరకు పాటుపడుతూ ఉంది, పట్టణాల్లో గ్రామాల్లో నాణ్యమైన సిమెంటు రోడ్లను నిర్మించి ప్రజలకు అన్ని రకాల వసతులు కల్పిస్తోంది అంటూ తెలియజేస్తూ కూటమి ప్రభుత్వానికి మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి ధన్యవాదాలు తెలియజేశారు.

## పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటిన ఉపాధ్యాయులు



మడకశిర మేజర్ న్యూస్:పట్టణ పరిధిలో గల చీపులేటి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ మొక్కలనును అందజేయడం జరిగినది ఆ చెట్లను సోమవారం రోజు ఉపాధ్యాయులు పిల్లలు కలిసి నాటడం జరిగినది ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బాలకృష్ణ మాట్లాడుతూ.. స్కూలు ఆవరణంలో చెట్లు నాటడానికి పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు గాని మరియు గ్రామస్తులు గాని ఎవరైనా ఇవ్వదలుచుకుంటే ఇవ్వవచ్చు మరియు చెట్లను అందించిన కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## 9, 11వ తరగతులకు నవోదయ ప్రవేశ పరీక్ష



లేపాక్షి, మేజర్ న్యూస్ : స్థానిక జవహర్ నవోదయ విద్యాలయలో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను 9వ తరగతిలో ప్రవేశం పొందుటకు ఉమ్మడి అనంతపూర్ జిల్లా నుంచి 1084 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికి 08.02.2025 తేదీన జవహర్ నవోదయ విద్యాలయ లేపాక్షి మరియు ఏపిఆర్ జేసి స్కూల్ లేపాక్షి నందు పరీక్ష నిర్వహించబడును. 11వ తరగతిలో ప్రవేశం పొందుటకు 1228మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికి 08.02.2025 తేదీన హిందూపురములోని 4పరీక్షా కేంద్రాలలో పరీక్ష నిర్వహించబడును. అడ్మిట్ కార్డుల కోసం డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎన్ఎవిఓడిఎవైఎ.ఐఎన్ వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవలసిందిగా నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యతోనే భవిష్యత్తుకు బంగారు బాట

### – పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర..

పుట్టపర్తి మేజర్ న్యూస్: విద్యతోనే మీ భవిష్యత్తుకు బంగారు బాటలు పడతాయని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. సోమవారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం 29 వేల కోట్ల రూపాయలకు పైగా కేటాయించిందన్నారు. మండల కేంద్రమైన బుక్కపట్నం గ్రామంలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ బాలికల వసతి పాఠశాలకు ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యతోనే ప్రతి మనిషికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో విద్యార్థుల పెండింగ్ బకాయిలు ఈ ప్రభుత్వం పూర్తిగా మంజూరు చేసింది అన్నారు. బుక్కపట్నం మండలంలో బీసీ గురుకుల పాఠశాల



నిర్మాణానికి గత ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేయలేదని, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి పాఠశాల నిర్మాణం త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఫ్యాన్లు ఇతర పరికరాల కోసం ఎమ్మెల్యే పల్లె సింధూర 50 వేల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి, పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు బెస్త చలపతి, బీసీ గంగన్న, సామకోటి ఆదినారాయణ పాల్గొన్నారు.

# పశుఆరోగ్య శిబిరాలు

### – ప్రారంభించిన సర్పంచ్ బుగిడే చంద్ర, హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగ భూషణం

**తనకల్లు, మేజర్ న్యూస్:** మండలం లోని బాల సముద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ సూచనల మేరకు పంచాయతీ లో సోమవారం పశువుల ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి ఆవులు బర్రెలు, గొర్రెలు, మేకలకు కావాల్సిన మందులు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంది. 2024లో అధికారంలోకి వచ్చిన మహాకూటమి ప్రభుత్వము ప్రజలు సంతోషంగా ఉండాలి, రైతులు సంతోషంగా ఉండాలి, ప్రతి ఒక్కరు కూడా ప్రశాంతంగా జీవించాలని ఉద్దేశం తో అనేక కార్యక్రమాలు చేపట్టింది. అందులో భాగంగానే ఆరోగ్యం శిబిరాలను ప్రతి పంచాయతీలో కూడా ఒక పండగ వాతావరణం లో ఏర్పాటు చేసి వాళ్లకు కావాల్సిన మందులను సప్లై చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుగిడే చంద్ర, హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం, పశు వైద్య అధికారులు కేశవయ్య, హరినాథ్ రెడ్డి, భాను, వెటర్నరీ అసిస్టెంట్ త్రివేణి,



వెంకటరమణప్ప, పీజీ కిష్టప్ప, పలవర శివ, వీర పెద్దన్న, కిషోర్ గౌడ్, గణేష్, సూర్య నారాయణ, శంకర, పలవర రామయ్య, శ్రీరాములు, శ్రీనివాసులు, పశు వైద్య సిబ్బంది వెంకటేశులు, నరసింహులు, నిరీష, నరేష్, మహేష్ నాయక్, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## పశు సంరక్షణ, పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### – సహాయ సంచాలకులు వీర భద్రయ్య

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** రైతాంగానికి అండగా నిలుస్తూ అదనపు ఆదాయం కల్పించే పశువుల సంరక్షణ, పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు విరివిగా ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు సోమవారం మండల పరిధిలోని గాండ్లవారిపల్లి లో నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరం లో ధర్మవరం ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వీరభద్రయ్య, ముఖ్య అతిథి తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ పేర్కొన్నారు. ఈ శిబిరంలో పాడి పశువులు, గొర్రెలకు ఉచిత వైద్యం, నట్టల నివారణ మందులు, గొర్రెలకు బొబ్బ వ్యాధి టీకాలు, గర్భ కోశ వ్యాధుల సంబంధిత మందులను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. జనవరి 31 వరకు ప్రతి గ్రామంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాడి రైతులు, గొర్రెల కాపరుల సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తోందని, పాత బకాయిలు



కింద ఉన్న 250 కోట్ల రూపాయలను పశు నష్టపరిహారం కింద సంక్రాంతి పండుగ వేళ పాడి రైతులకు అంది వ్వడం జరిగిందన్నారు. అలాగే పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం విరివిగా మినీ గోకులం షెడ్ల నిర్మాణం, పశుగ్రాస పెంపకం పథకాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రతిరోజు రెండు ప్రత్యేక పశు వైద్య బృందాలు గ్రామాల్లో శిబిరాలు నిర్వహిస్తారని, పశు వైద్యాధికారి రామేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాండ్ల వారి పల్లి సర్పంచ్ లు సూర్యనారాయణ, బాలరాజు,నారాయణ స్వామి, కూటమి నాయకులు పచ్చ సంవర్ధక శాఖ సహాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ 341 ఆర్టికల్ ప్రకారం జరగాలి

### – మాల మహానాడు నాయకులు



యాడికి, మేజర్ న్యూస్ : ఎస్సీ రిజర్వేషన్ ప్రక్రియ రాజ్యాంగం కల్పించిన 341 ఆర్టికల్ సవరణ ప్రకారం జరగాలని, 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా ప్రస్తుత జనాభా ప్రకారం వర్గీకరణ జరగాలని, పెరిగిన జనాభా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం యాడికి మాల మహానాడు నాయకులు అనంతపురం నందు ఏకసభ్య కమిషన్ రాజీవ్ మిశ్రా నకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ విజయ్, జాయింట్ సెక్రటరీ రత్నకుమార్, మండల అధ్యక్షుడు సురేష్, బాలముని తదితరులు పాల్గొన్నారు.

## రేపు సిరివారం చేపల చెరువు వేలంపాట

**లేపాక్షి, మేజర్ న్యూస్ :** లేపాక్షి మండలం సిరివరం గ్రామపంచాయతీ నందు తేదీ 22.01.2025 బుధవారం ఉదయం 11:30 నిమిషాలకు సిరివరం మానేపల్లి గ్రామ పంచాయతీల యొక్క చేపల చెరువు సిరివరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన ఈఓఆర్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వేలం వేయబడును. ఆసక్తి గలవారు ధరావత్తు ఫీజు చెల్లించి వేలములో పాల్గొనవలసిందిగా ఆయన తెలిపారు.

# తక్షణమే ప్రజా సమస్యల ఫిర్యాదులను పరిష్కరించాలి

## – త్వరలో అన్ని చెరువులకు నీరు నింపుతాం – రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలం కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాదర్బార్‌ను నిర్వహించి అందులో వచ్చిన సమస్యలపై ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ అధికారులను ఆదేశించారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా పలువురు ప్రజలు, నాయకుల నుంచి పలు రకాల అర్జీలను మంత్రి స్వీకరించారు. అక్కడికక్కడే పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సుపరిపాలన దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన సమస్యలను ఎలాంటి అలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులు ఎలాంటి ఆలస్యం చేయకుండా సమస్యలను సకాలంలో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెవెన్యూ సదస్సులు, పల్లె పండుగలు, పొలం



పిలుస్తోంది అంటూ అధికారులు ప్రజల వద్దకే పరిపాలన చేస్తున్నారు ఒకపక్క సంక్షేమంతో పాటు, అభివృద్ధి పనులు పోలవరం అమరావతి పనులు సాగుతున్నాయని మంత్రి తెలిపారు. సచివాలయ ఉద్యోగులు బాధ్యతతో పని చేయాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తే సహించేది లేదని ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాం ఆరు నెలల్లోనే సిసి రోడ్లు డ్రైనేజీలు గోకులం షెడ్లుతో పాటు మరెన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం ఉచిత గ్యాస్ సిలిండర్ ఇచ్చాం ఇచ్చిన మాట ప్రకారం 4000 పెన్షన్లు పెంచాం అన్న క్యాంటీన్లు ఓపెన్ చేసాం త్వరలోనే తల్లికి వందనం , మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం,రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులుతో పాటు, కొత్త పెన్షన్లు, ఎన్టీఆర్ హౌసింగ్ బిల్లులను మంజూరు చేస్తామని అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువులను నీటితో నింపుతామని మంత్రి సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ ఆనందరావు, డిఎస్పీ వెంకటేశ్వర్లు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## ఐదు కోట్ల నిధులు వెనక్కి వెళ్లడంపై

# అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం..

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన నిధులను అభివృద్ధి చేయకపోవడంతో దాదాపు రూ. 5 కోట్ల నిధులు వెనక్కు వెళ్లడంపై అధికారులు తీరుపై పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన పది కోట్ల స్వచ్ఛభారత్ నిధులు ఖర్చు చేయకపోవడంతో వాటిని గత ప్రభుత్వం ఇతర వాటికి ఖర్చుపెట్టిందని, సకాలంలో నిధులు ఖర్చు చేయకపోవడంతో కొంత కాలం క్రితం ఐదు కోట్ల రూపాయలు వెనక్కి వెళ్లడం పై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. పుట్టపర్తి మున్సిపాలిటీకి బుక్కపట్నం రిజిస్టర్ కార్యాలయం నుంచి దాదాపు 5 కోట్లు ఆదాయం రావాల్సి ఉందని ఎందుకు వాటిపై దృష్టి సారించడం లేదని ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులకు పాలనపై ఏమాత్రం పట్టు లేకపోతే అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.



మున్సిపాలిటీకి సంబంధించిన ఆస్తులు ప్రజల ఆస్తి అని వాటిని సంరక్షించాలని సూచించారు. పట్టణంలోని శిల్పారామం కాలనీలో 40 లక్షల రూపాయలతో సిమెంట్ రహదారులు, మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు. పుట్టపర్తి పడమర గేట్ రహదారి గుంతలమయమైనప్పటికీ వాటిపై అధికారులు ఎందుకు దృష్టి సారించడం లేదని ప్రశ్నిస్తూ 40 లక్షల పూడా నిధులతో నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. పట్టణంలో డ్రైనేజీ సమస్య, తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని, పట్టణంలో అనధికార కట్టడాలు –అనధికార లేఔట్స్ యజమానులకు నోటీసులు ఇవ్వాలన్నారు. మున్సిపాలిటీలో సుమారు 10 కోట్లకు పైగా ఆస్తి, ఇంటి ,నీటి పనుల బకాయిలు ఉన్నాయని అధికారులు కార్యాలయంలో కూర్చుంటే ఎలా వసూలు అవుతాయని ప్రశ్నించారు. ప్రజల సొమ్ముతో మనం జీతం తీసుకుని ప్రజల కోసం పని చేయకపోతే సమాజం ఊరుకోదని హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద, పబ్లిక్ హెల్త్ డిఈ నరసింహమూర్తి తో పాటు పుడా అధికారులు ఉన్నారు.





## తల్లి మందలించిందని ఇంటి నుంచి వెళ్లిపోయిన చిన్నారి

### – ఎనిమిదేళ్ల చిన్నారి మాట పట్టింపు – బట్టలు సర్దుకుని వచ్చేసిన వైనం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అభిరామ్. 8.సం.నవోదయ కాలనీ కి చెందిన ఈ బాలుడు అల్లరి చేస్తుంటే తన తల్లి, .ఇలా అల్లరి చేయ వద్దని ,ఇంట్లో నుంచి వెళ్లిపోవాలని,,ఎక్కడైనా,,చావాలని,, మందలించడం తో,,ఇంటి లో ఉన్న తన స్కూల్ బాగ్ లో బట్టలు,తీసుకుని, నవోదయ కాలనీ,, నుంచి, రాం నగర్ బిడ్జ్ మీదుగా వెళుతుండగా ..ప్రభుత్వ ఆస్పత్రి వద్ద, త్రిలోక్ ఈ, బాలుడిని గమనించి, మళ్లి హోమ్ గార్డ్, తల్లిదండ్రులకు అప్పగించారు.

## టిడిపి నేత చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బాలకృష్ణ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురంలో టిడిపి సీనియర్ నాయకులు ప్రభుత్వ సుపత్రి డెవలప్మెంట్ మాజీ చైర్మన్ జేఈ వెంకటస్వామి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బాలకృష్ణ పరామర్శించారు. పది రోజుల క్రితం మృతి చెందిన జేఈ వెంకటస్వామి ఇంటికి సోమవారం వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వెంకటస్వామి కుటుంబ సభ్యులను చూసి ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. ఎమ్మెల్యే బాలకృష్ణ సీనియర్ నాయకులు వెంకటస్వామి మరణ వార్త వినగానే దిగ్భ్రాంతికి గురయ్యానంటూ ఆయన అన్నారు. జేవీఎస్ కుటుంబానికి వ్యక్తిగతంగా పార్టీ పరంగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి : ఎస్పీ

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో వచ్చే ప్రజా ఫిర్యాదులను పూర్తి స్థాయిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన (మీకోసం) ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్యక్రమంలో ప్రజల నుండి 65 వినతులు స్వీకరించడం జరిగింది. ఆయా ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక



(పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" నందు వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. తక్షణమే ఆయా ఫిర్యాదులను గూర్చి సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ ద్వారా తెలిపి చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం అందించాలని ఆదేశించారు. సివిల్, కుటుంబ కలహాలు, ఆస్తి గొడవలు, ఇతరత్రా అంశాలపై 65 ఫిర్యాదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపితోనే చేనేతలకు స్వర్ణ యుగం

**నేతన్నలను అన్ని విధాలుగా ఆదుకుంటాం**
**చెనేతకు పూర్వ వైభవం తెస్తాం**
**దేశంలో వ్యవసాయ రంగం తరువాత అతి పెద్ద రంగం చెనేత - మంత్రి సవిత**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా రూ.14.40లక్షలతో వర్క్ షెడ్లు నిర్మించడానికి 24 మందికి పంపిణీ చేసిన మంత్రి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలతోనే చేనేతలకు స్వర్ణ యుగమని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని చౌడేశ్వరి కళ్యాణ మండపం నందు సోమందేపల్లి క్లస్టర్ చేనేత కార్మికులకు మొదట విడతగా మంజూరైన 24 మందికి 14.40లక్షల రూపాయలతో వర్క్ షెడ్లు నిర్మించుటకై నిధులు విడుదల చేయడం జరిగిందని చెక్కును పంపిణీ చేస్తూ తెలుగుదేశం పార్టీతోనే చేనేతలకు పూర్వవైభమని అన్నారు. మొత్తం 80 మంది చేనేత కార్మికుల గాను రూ.21.41 లక్షలతో 240 హుక్స్ జాకార్డ్స్ మోటార్స్ తో కూడిన లిఫ్టింగ్ మిషన్ పరికరాలు, ఫ్రేమ్ రూమ్స్ సెట్స్ అందించడం జరుగుతుందని అందులో భాగంగా మొదట విడతలో భాగంగా 24మంది చేనేత కార్మికులు గాను రూ.14.40లక్షలతో షెడ్లు నిర్మించుటకై నిధులు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అదేవిదంగా చేనేతలకు ఎన్టీఆర్ భరోసాకి పథకం కింద 50సంవత్సరాలు పైబడిన చేనేత కార్మికులకు ఒక్కొక్కరికి నెలకు 4000రూపాయలు మొత్తం అందజేస్తున్నదని వివరించారు. అదేవిధంగా చేనేత ముద్ర పథకం కింద చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న వారికి 50 వేల నుండి రెండు లక్షల వరకు బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పించబడుతున్నదని మంత్రి తెలిపారు. జిల్లాలోని నందు రూ.116.62లక్షలతో 164 మంది చేనేత కార్మికులకు కొరకు చేనేత క్లస్టర్ ఏర్పాటు చేయబడినదని అదేవిధంగా హిందూపురంలోని 292 మంది చేనేత కార్మికులకు హిందూపురం చేనేత క్లస్టర్ మంజూరు అయ్యిందని, ధర్మవరం నందు చేనేత కార్మికుల కొరకు ధర్మవరం మెగా చేనేత క్లస్టర్ను ఏర్పాటుకు కొరకు ప్రస్తుతం బేస్ లైన్ సర్వే కొనసాగుతున్నదని మంత్రి సవితమ్మ తెలిపారు..అదేవిధంగా ప్రధానమంత్రి సూర్య ఘర్ సబ్సిడీ సోలార్ పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ విద్యుత్ శాఖ అధికారులు కూటమి నాయకులు చేనేతలు తదిరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ లక్ష్యం

**- రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యము అని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ కార్యదర్శి నాగభూషణ కోశాధికారి సుదర్శన్ గుప్తా, క్యాంపు చైర్మన్ విజయ్ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి-బెంగళూరు, జిల్లా అందత్వ నివారణ సంస్థ అనంతపురం జిల్లా వారి సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రోటరీ క్లబ్ పేద ప్రజలకు వివిధ రకాల సేవలను అందించడంతోపాటు కంటి వెలుగులు కూడా ప్రసాదించడం జరుగుతోందని తెలిపారు. ఉచిత వైద్య చికిత్సలు, ఉచిత ఆపరేషన్, ఉచిత కంటి అద్దాలను కూడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కంటి నిపుణుల సలహాలతో కళ్ళలలో ఉచిత లెన్స్ కూడా అమర్చబడుతున్నామని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా సింగం రెడ్డి వెంకట లక్ష్మమ్మ, సింగం రెడ్డి రామిరెడ్డి, వారి కుమారుడు సింగం రెడ్డి వెంకటరామిరెడ్డి కోడలు సింగం రెడ్డి మమత వ్యవహరించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు ఘనంగా సత్కరించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో 98 మందికి కంటి వైద్య పరీక్షలను నిర్వహించగా 75 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందని వారు తెలిపారు. వీరందరికీ కూడా తెలిపిన షెడ్యూల్ తేదీ ప్రకారం ఉచిత కంటి ఆపరేషన్లను నిర్వహించి కంటి అద్దాలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ సత్రశాల ప్రసన్నకుమార్, అసిస్టెంట్ గవర్నర్ రత్నశేఖర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నరేందర్ రెడ్డి, కృష్ణమూర్తి, రామకృష్ణ, కొండయ్య, రమేష్, పెరుమాల దాస్ తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు చేపట్టిపొలాలకు సాగునీరివ్వాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లా వరప్రదాయని హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువ వెడల్పు పనులు తక్షణమే చేపట్టి, పిల్ల కాలువల ద్వారా పంట పొలాలకు సాగునీరు అందించే రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ. నల్లప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు బాల రంగయ్య తెలిపారు. సోమవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం హంద్రీనీవా కాలువ ప్రాజెక్ట్ లైనింగ్ పనులు చేయడంతో రైతులకు ఒరిగేదేమీ లేదని, వాటిని నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం హంద్రీనీవా పనులకు సంబంధించి లైనింగ్ పనుల కోసం రూ.900 కోట్ల నిధులు ప్రకటించిందని గుర్తు చేశారు. హంద్రీనీవా కింద దాదాపు మూడు లక్షల ఎకరాల్లో రైతులు సాగు చేసుకోవడానికి అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వ వ్యవహరిస్తున్న తీరుతో వారు తీవ్రంగా నష్టపోతున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా కంది పంట దాదాపు 1.09 లక్షల హెక్టార్లలో రైతులు సాగు చేసినట్లు తెలిపారు. కంది పంట దాదాపు 88వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చినట్లు వెల్లడించారు. ఈ పంటను వ్యవసాయ అధికారులు మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తామని, ఇప్పటివరకు 1449మంది రైతులు మాత్రమే నమోదు చేసుకున్నారని తెలిపారు. రూ.7550ల మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసిందని, ప్రైవేటు వ్యక్తులే ఎక్కువ దొరకు కొనుగోలు చేస్తున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించి, రైతులకు బయట దొరకన్న మద్దతు ధర పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు 2019 చట్టాన్ని రద్దుచేసి న్యాయం చేస్తామన్న హామీని ఇప్పటిదాకా అమలు చేయలేదన్నారు. కౌలు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వడంలో బ్యాంక్ అధికారులతో పాటు ప్రభుత్వ యంత్రాంగం విఫలమైనట్లు తెలిపారు. కౌలు రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కౌలు రైతులను అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. రైతుల ఇబ్బందులను గుర్తించి వారి బ్యాంకు రుణాలు రద్దు చేయాలని, రైతు పండించే అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల మోటార్లకు మీటర్ల బిగింపు రద్దుచేసి విద్యుత్ రంగాన్ని ప్రభుత్వమే నడపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎన్ మధుసూదన్, ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, రైతు సంఘం నాయకులు సీనప్ప, రామాంజనేయులు నాయక్, కుమ్మరి వెంకటేశులు, సిద్ధప్ప,కౌలు రైతు సంఘం నాయకులు మురళి, బాబు, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డేకు

# ధర్మవరం జానపద కళాకారిణి ఎంపిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 26వ తేదీన నిర్వహించబడే రిపబ్లిక్ డే వేడుకల్లో ధర్మవరం పట్టణానికి చెందిన జానపద కళాకారుని సోమిశెట్టి సరళ ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను రిపబ్లిక్ డే వేడుకలకు ఎంపిక కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. తన బృందంతో కలిసి ప్రదర్శన ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఇప్పటికే ఢిల్లీలో రిహార్సల్స్ చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 24న గిన్నిస్ బుక్ నిర్వాహకుల సమక్షంలో ఈ ప్రదర్శన ఇస్తున్నట్లు వారు తెలిపారు. దేశవ్యాప్తంగా 22 జానపద కళారూపాలు, 29 గిరిజన కళారూపాలతో కలిపి 5000మంది కళాకారులతో ఒక పెద్ద కళా ప్రదర్శన ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. అలాగే ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముందు ప్రదర్శన ఇవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. ధర్మవరం జానపద కళాకారుని రిపబ్లిక్ డేకు ఎంపిక కావడం పట్ల కళాకారులు, మిత్ర బృందం, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఇంటర్ విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు

**- డిఐఈఓ రఘునాథరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఈ నెల 20వ తేదీ నుండి 25వ తేదీ వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు డిఐఈఓ రఘునాథరెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటవ తేదీ శనివారం ఎథిక్స్, హ్యూమన్ వాల్యూస్ పరీక్షలు, అనంతరం మూడవ తేదీ ఎన్విరాల్మెంట్ ఎడ్యుకేషన్ పరీక్ష ఉంటుందన్నారు. మొదటి సంవత్సరము చదువుతున్న విద్యార్థులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. ఇంకను పై పరీక్ష యందు ఫెయిల్ అయిన వారు కూడా వారి వారి కళాశాల యందు తప్పనిసరిగా హాజరు కావాలని వారు తెలిపారు.

# కలకత్తా రేప్ కేసులో తీర్పు పట్ల హర్షం

**- ఇన్నర్ వీల్ క్లబ్**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గత సంవత్సరం ఆగస్టు 9వ తేదీన బెంగాల్లోని ఆర్జి కర్ జూనియర్ వైద్యురాలిపై సంజయ్ రాయ్ హత్యాచారం చేసి దారుణంగా చంపిన ఈ దోషికి బెంగాల్ కోర్టు జీవిత ఖైదు విధించడం పట్ల ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు నాగరత్న, కార్యదర్శి పర్వీన్, కోశాధికారి పద్మ, సభ్యులు రాజేశ్వరి దేవి, భాగ్యలక్ష్మి, లక్ష్మి, భార్గవి, గాయత్రి, ఆదిలక్ష్మి, అంబికా, కళావతి తదితరులు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 162 రోజుల తర్వాత వైద్యురాలికి న్యాయం చేయడం సమంజసమేనని, కానీ కోర్టు వారు దోషి అయిన సంజయ్ రాయ్ ను ఉరితీసి ఉంటే భవిష్యత్తులో ఇలాంటివి సంఘటనలు జరగవని తెలిపారు. ఏది ఏమైనా కోర్టు తీర్పును తాను గౌరవిస్తున్నట్లు తెలిపారు. బెంగాల్ కోర్టు వివిధ సెక్షన్ల కింద దోషిగా తేల్చడం జరిగిందని అనంతరం 50 వేల రూపాయలు జరిమానా తో పాటు జీవిత ఖైదు శిక్షణ విధించడం సభమేమని తెలిపారు. గత సంవత్సరం ఆగస్టు 9న జరిగిన ఈ ఘటనపై దేశవ్యాప్తంగా దోషిని శిక్షించాలన్న నిరసనలు చేయడం జరిగిందన్నారు. బెంగాల్ ప్రభుత్వానికి బాధిత కుటుంబ సభ్యులకు 17 లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించడం కూడా సంతోషించదగ్గ విషయమే అని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు ఇకముందు జరగకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సరి అయిన చట్టాలను మరింతగా అమలు చేయాలని వారు తెలిపారు.

# నేడు పలు గ్రామాల్లో గ్రామ ఊరు దేవర్లు ప్రారంభం

**కూడేరు, మేజర్ న్యూస్ :** స్థానిక మండల కేంద్రంలోని పలు గ్రామాలలో మంగళవారం ఘనంగా గ్రామ ఊరు దేవర్లు చేపట్టడం జరుగుతున్నది. కడదరగుంట, ముద్దలాపురం, ఉదిరింపుకొండ గ్రామాలలో ఊరు దేవర్లు అంగరంగ వైభవంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలో ఆయా గ్రామాల ప్రజలు దేవర్ల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కడదరగుంట గ్రామం నందు, సోమవారం మొదలుకొని మంగళవారం దినం లోకి బాగానే దేవర నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ ప్రజలు, పెద్దలు తెలిపారు. అలాగే ముద్దలాపురం గ్రామము నందు మంగళవారం గ్రామదేవతలైన పెద్దమ్మ ముత్యాలమ్మ స్వాముల వారికి గ్రామదేవతలకు బోనాల సమర్పించి, ఉరిదేవరను చేస్తున్నట్లు గ్రామ పెద్దలు సర్పంచ్ ధనుంజయ విలేకరులకు తెలిపారు. అలాగే ఉదిరిపికొండ గ్రామం నందు కూడా మంగళవారం రాత్రి ఊరిదేవరను చేస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలియజేశారు,

# మాదిగ ఉపకులాల గుండె చప్పుడు (ఏబిసిడి) ఎస్సీ వర్గీకరణ

### రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ మాదిగ

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ భవన్ నందు ఎస్సీ వర్గీకరణ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాను కలిసి ఎబిసిడి వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఆర్.జె. ప్రకాష్ మాదిగ వర్గం) రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ మాదిగ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ మాదిగ మాట్లాడుతూ గత 30సంవత్సరా లుగా అలు పెరగకుండా మాదిగల యొక్క సంకల్పం ఏబిసిడి వర్గీకరణ పై ఎన్నో పోరాటాలు చేసి ఎంతోమంది మాదిగలు అమరులైన సందర్భాలు ఉన్నాయి. ఇంతవరకు ఏ ప్రభ సత్వాలు వచ్చినా మా తలరాత మారలేదు ఇప్పటికైనా మా మీద కనువిప్పు కలిగించి జవాభా దామాషా ప్రకారం 59 ఉప కులాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎంఆరి ఎస్ (ఆర్ జె ప్రకాష్ మాదిగ వర్గం) తరపున డిమాండ్ చేస్తున్నాము. గతంలో ఎస్సీ వర్గీకరణ జరిగినప్పుడు ఏబిసిడిలుగా వర్గీకరించి మాదిగ మాదిగ ఉపకులాలకు 22,000 ఉద్యోగ లు రావడం జరిగింది. అదేవిధంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అదేవిధంగా కొనసాగించాలని ఏకసభ్య కమిషన్ రాజీవ్ గంజాస్ మిశ్రాకి అనంతపురం జిల్లా ఏపి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా రెవిన్యూ భవనం నందు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎస్సిలోని ఉప కులాలకు సమాన వాటా సమాజంలో స్వేచ్ఛ,



హక్కులు పొందడం ఎంత అవసరమో ప్రభ సత్వ సంక్షేమ ఫలాలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు దక్కాలన్నారు. న్యాయమైన వర్గీకరణ కోసం ఏళ్ల తరబడి అనేక పోరాటాలు, త్యాగాలు బలి దానాలు చేసిన చరిత్ర మాదిగలకు ఉందన్నారు. ఇప్పటికైనా ఎస్సిల్లోని 59 ఉపకులాలకు న్యాయం జరిగేలా చాడాలని ఎస్సీ ఏక సభ్య కమిషన్ చైర్మన్ ను చిప్పగిరి లక్ష్మీనారాయణ మాదిగ కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.యల్. స్వామి దాస్ మాదిగ, రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప మాదిగ, సత్యసాయి జిల్లా అధ్యక్షులు గంగాద్రి మాదిగ, అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ మాదిగ, ఎస్సీ ఎస్టీ రక్షణ సమితి అధ్యక్షులు మహేంద్ర, కళ్యాణదుర్గం తాలుకా అధ్యక్షులు గోవిందు మాదిగ, మడకశిర తాలుకా అధ్యక్షులు రామాంజనేయులు మాదిగ, ఉరవకొండ తాలుకా అధ్యక్షులు చెన్నప్ప మాదిగ, ఉపాధ్యక్షులు సురేష్ మాదిగ, చిప్పగిరి మండల అధ్యక్షులు కరెంటు గోవిందు మాదిగ, మరియు వీరాంజనేయులు పాల్గొన్నారు.

# అన్యాయానికి గురవుతున్న మాదిగలకు ఎస్సీ వర్గీకరణతో న్యాయం చేయండి

### -ఏకసభ్య కమిషన్‌కు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఈఎఫ్ విజ్ఞప్తి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** 30 ఏళ్లుగా అన్యాయానికి, వివక్షకు గురౌతున్నా మాదిగలకు ఎస్సీ వర్గీకరణ ద్వారా న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు సోమవారం కలెక్టరేట్‌లో ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతిపత్రం అందచేశారు. తొలుత ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఈఎఫ్ నగరంలోని జిల్లా పరిషత్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వందలాది మంది మాదిగలతో కలసి నివాళు లర్పించి అక్కడి నుంచి తప్పెట్లు కొట్టుకుంటూ ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అనంతరం రెవిన్యూభవన్‌లో ఏకసభ్య చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాతో దాదాపు 20 నిముషాల పాటు మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 30 ఏళ్లుగా గా సాగుతున్న వర్గీకరణ పోరాటాలను, మాదిగలకు విద్య, ఉద్యోగ రంగాలల్లో జరుగుతున్న అన్యాయాలు, గ్రామీణ ప్రాంతాల్లో మాదిగల జీవన పరిస్థితులను ఎంఎస్పీ జాతీయ అధ్యక్షులు విశ్వనాథ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరగోపాల్, ఎంఈఎఫ్ జాతీయ అదనపు కార్యదర్శి బందారు శంకర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఆర్ దాస్, కెబి మధు, ఎంఎస్పీ జిల్లా



అధ్యక్షులు కదిరప్ప, మహిళా విభాగం అధ్యక్షురాలు స్వతంత్రకుమారి వివరించారు. ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వంకు నివేదిక అందచేసి మాదిగలకు జనాభా దామాషా ప్రకారం రావాల్సిన ఫలాలను అందించేలా చూడాలని వారు కోరారు. ఎస్సీ వర్గీకరణను జిల్లా యూనిట్‌గాను, రాష్ట్రంలో రాష్ట్రస్థాయి యూనిట్‌గా తీసుకుని చేసేలా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని వారు కోరారు. బేడగ బుంగ జంగాల కులాస్థులకు ఎస్సీ కుల సర్టిఫికెట్ మంజూరు చేయాలని, కుల సర్టిఫికెట్ లేకపోవడంతో మా కుల విద్యార్థులు చదువుకోవడానికి, ఉద్యోగాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, న్యాయం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు శిరిశాల అంజి కమిషన్ చైర్మన్ ఎదుట కన్నీటిపర్యంతం చెందారు.



# ప్రభుత్వ భూఆక్రమణలపై విచారణ చేపట్టాలి సిపిఐ, ఏఐవైఎఫ్ డిమాండ్

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణ పరిసరాలలో ఉన్న ప్రభుత్వ లేఅవుట్లలో స్థలాలు , ప్రభుత్వ భూముల ఆక్రమణలపై విచారణ చేపట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కావలి కొత్రేష్ , సీపీఐ తాలూకా కార్యవర్గ సభ్యులు తిప్పేస్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు తహసీల్దార్ నాగరాజు కు సోమవారం వినతి పత్రం అందజేశారు . అదేవిధంగా కనేకల్ రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రక్కన సర్వేనెంబర్ 207 లో ఆక్రమించుకున్న ప్రభుత్వ భూమిని కూడా స్వాధీనం చేసుకోవాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. అలాగే అక్రమ లేఔట్ ల పై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూములు , స్థలాల ఆక్రమణలపై చర్యలు చేపట్టకపోతే దశలవారీగా ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏపీ రైతు సంఘం, ఏఐవైఎఫ్ నాయకులు నరసింహులు, శంకర్, సురేష్, వెంకీ, పవన్, జునైద్ తదితరులు పాల్గొన్నారు.



# కనుల పండువగా భాష్యం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ



**అనంతపురం, విద్య మేజర్ న్యూస్ :** స్థానిక భాష్యం విద్యాసంస్థల వారు ఆర్డిటి క్రీడా స్టేడియంలో భాష్యం ప్రీమియర్ లీగ్ సెంట్రల్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐపీఎల్ ముంబై టీం క్రికెటర్ షాబుద్దీన్ హాజరయ్యారు. ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించే ఏకైక విద్యాసంస్థ భాష్యం అని, జేఈఈ, నీట్ కొరకు పోటీపడుతున్న నేటి సమాజంలో ఆటలకు విద్యతో పాటు సమాన ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక విద్యాసంస్థ భాష్యం అని, రాష్ట్రంలోనే అగ్రగామి విద్యాసంస్థ, ఇలాంటి విద్యాసంస్థను తానెక్కడ చూడలేదని కొనియాడారు. ఈ టోర్నమెంట్లో ఈస్ట్ గోదావరి ఎం పేరర్స్, అనంతపురం ఎవెంజర్స్ క్రికెట్ టోర్నమెంట్ రసవత్తరం గా నడిచింది. ఈ టోర్నమెంట్లో ఈస్ట్ గోదావరి ఎం పేరర్స్ విజయం సాధించారు. కార్యక్రమంలో చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, డైరెక్టర్ సాకేత్ రామ్, రాయలసీమ సీఈవో అనిల్ కుమార్, అనంతపురం జోన్ జెడ్ఈఓ రవివర్మ, ఈస్ట్ గోదావరి జిల్లా జెడ్ఈఓ ఆంజనేయులు, ప్రిన్సిపల్స్ బాలకృష్ణ, ప్రణీత హరిబాబు, జెడ్సీఓ భార్గవి, హెచ్ఎంలు, పీఈటీలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజేతలను ట్రోఫీ, మెడల్స్ అందజేసి అభినందించారు.



# పశు ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన కూడేరు టిడిపి మండల నాయకులు

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో సోమవారం పశు వైద్య శిబిరాన్ని కూడేరు మండల టిడిపి నాయకులు ప్రారంభించారు, ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం పశు ఆరోగ్య శిబిరాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం 20వ తారీకు నుంచి ఈ నెల 31వ తారీకు వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పశు వైద్య శాఖ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ పశు ఆరోగ్య శిబిరంలో 43 పశువులకు ప్రథమ చికిత్స చేసినట్లు, 47 దూడలకు, 98 పెద్ద పశువులకు నట్టల నివారణ మందులు ఇచ్చినట్లు తెలిపారు, 6 పశు వులకు చూడి నిర్ధారణ పరీక్షలు, పశువులకు గర్భధారణ సూదులు వేసినట్లు తెలిపారు. పశు ఆరోగ్య శిబిరంలో 32 మంది రైతులు లబ్ధి పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు బాట వెంకటేశు, జయప్రకాష్ గౌడ్, బొమ్మయ్య, గొల్ల వెంకటేష్, ఎడమల ధనుంజయ, మదమంచి దామోదర్ నాయుడు, చిన్న ఈశ్వరయ్య, కాంట్రాక్టర్ వెంకటప్ప మరియు కూడేరు సర్పంచ్, పశువైద్య డాక్టర్ శ్రీనివాసులు, భాగ్యలక్ష్మి ఎల్ ఎస్ ఏ, మరియు పశు వైద్య సిబ్బంది, ఏహెచ్ఏలు భవాని, యశోద దామోదర్, రామాంజనేయులు, రఘువరన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ న్యాయమైంది - ఎమ్మార్పీఎస్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ మాదిగల న్యాయమైన హక్కు అని, ఇందు కోసం 30 ఏళ్లుగా పోరాడుతున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో మాదిగ స్థితిగతులు అధ్వానంగా ఉన్నాయని, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని సోమవారం కలెక్టరేట్‌లో ఏక సభ్య కమిషన్ చైర్మన్‌కు ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు అక్కులప్ప మాదిగ, రాయలసీమ జిల్లాల ప్రధాన కార్యదర్శి ఎంసీ సుంకన్న మాదిగ వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు హనుమన్న, గంగాధర్, రామాంజినేయులు, బిటిపి గోవిందు, చందు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకోసం వినతిపత్రం

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ



రాష్ట్ర ప్రభుత్వం నియమించబడిన ఏక సభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు సోమవారం వినతిపత్రం ఇచ్చినట్లు మాదిగ ఉద్యోగ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హెచ్.తిప్పేస్వామి తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం లో ఏకసభ్య కమీషన్ చేర్మెన్ రాజీవ్ రంజన్ మిశ్రా నిర్వహించిన అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగ సంఘం తరపున జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ ,జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, ఉపాధ్యక్షులు , శ్రీనివాసులు , నగర అధ్యక్షులు మీసాల నాగభూషణం, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.అశోక్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి లతో కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు తిప్పేస్వామి తెలిపారు.



## ఎస్సీ వర్గీకరణతో మాదిగలకు ఉపాధి అవకాశాలు

**– ఏకసభ్య కమిషన్ చైర్మన్‌కు ఎమ్మార్పీఎస్,ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక విజ్ఞప్తి**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ అమలుతోనే వెనుకబడిన మాదిగలకు విద్య, ఉద్యోగ రంగాల్లో ఉపాధి అవకాశాలు లభిస్తాయని, వర్గీకరణ వెంటనే అమలు చేయాలని సోమవారం కలెక్టరేట్‌లో ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేపీ నారాయణస్వామి ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. వీలైనంత తర్వగా ఎస్సీ వర్గీకరణ అమలు చేసి మాదిగలకు వాటాగా రావాల్సిన సంక్షేమ ఫలాలు అందించాలని చైర్మన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక కార్యదర్శి మధుప్రసాద్, సీనియర్ నాయకులు బికెఎస్ ఆనంద్, రాజశేఖర్, రామాంజిన, పాల్గొన్నారు.

## ఏకసభ్య కమిషన్‌కు విజ్ఞప్తుల వెలువ

**– ఎస్సీ వర్గీకరణ చేయాలని..విరమించుకోవాలని ఎమ్మార్పీఎస్, మాలమహానాడు సంఘాలు వినతి**

**–ఎస్సీ కుల సర్టిఫికెట్ జారీ చేయాలని బేడగ బూడగ జంగాల ప్రజలు కమిషన్‌కు వినతి**

**– మొత్తం 237 వినతులను స్వీకరించిన స్వీకరించిన ఏకసభ్య కమిషన్**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ పై అభిప్రాయ, అభ్యంతర సేకరణపై ఏకసభ్య కమిషన్ సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో వినతుల స్వీకరణకు విజ్ఞప్తులు వెలువెత్తాయి. ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ నేతృత్యంలోని అనంతపురము జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమర్, సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ ఆనంద్, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్నలు వర్గీకరణపై ఆర్జీలను స్వీకరించారు. జిల్లాలోని ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, బేడ బూడగ జంగం సంఘం, మాదసీ కురుబ సంఘాలు, ఉద్యోగ సంఘాలు,మేధావులు, ఎస్సీ ఉప వర్గీకరణ చేయాలని, అన్నదమ్ముల్లా కలసి ఉన్నామని విడదీయవద్దని తమ వినతిపత్రాల ద్వారా తెలియజేశారు.

## ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు

**– దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు ఆర్థిక రాజకీయ, విద్య రంగాల్లో సమాన అవకాశాలు దక్కి అన్ని రంగాల్లో రాణిస్తారని, రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేసేలా నివేదిక ఇవ్వాలని ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన అభిప్రాయాల సేకరణలో దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపి ముత్యాలు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఆర్.హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులలో గందరగోళం సృష్టించకండి : సర్పంచ్

**– తీర్మానాలు లేకుండానే ఉపాధి హామీ పనులు ఎలా చేపడతున్నారో...!**

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని పెద్దమట్లగొంది పంచాయతీలో ఉపాధి హామీ పనులలో కొంతమంది వ్యక్తులు గందరగోళ సృష్టిస్తున్నారని పంచాయతీ సర్పంచ్ పార్నపల్లి రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. శింగనమల మండల కేంద్రంలోని ఎపీఓ కార్యాలయంలో ఎపీఓ దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్ళినట్లు తెలియజేశారు.ఈసందర్భంగా సర్పంచ్ పార్నపల్లి రమేష్ మాట్లాడుతూ మట్లగొంది పంచాయితీలో ఉపాధిహామి పనులలో గందరగోళం సృష్టించవద్దని తెలియజేశారు.ఉపాధి హామీ పనులు ఉపాధి హామీ సిబ్బందితో కాకుండా వేరే ఎవరితోనో చేయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అయితే ఏపీఓ మాత్రం తాము మట్లగొంది పంచాయితీలో తాము పనులే మొదలు పెట్టలేదని ఎవరు పనులు చేయిస్తున్నారో తెలుసుకుంటామని చెబుతున్నారని తెలియజేశారు. పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్ , టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓలను



కాదని సంబంధం లేనీ పరాయి వ్యక్తులతో పనులు చేయిస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని సర్పంచ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఓవైపు ఉపాధి హామీ సిబ్బంది అక్కడ పనులు చేయడం లేదని పనులు మొదలు పెట్టలేదని తెలియజేస్తున్నా అయితే కొంతమంది వ్యక్తులు కూలీలను పనులకు తీసుకెళ్లి పనులు మొదలు పెట్టారని ఒకవేళ కూలీలకు కూలీ డబ్బులు రాకపోతే ఎవరు బాధ్యత వహిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధిహామి కూలీలకు అన్యాయం జరిగితే సహించేది లేదని తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకుని కూలీలకు న్యాయం చేయకపోతే ఈ సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని సర్పంచ్ రమేష్ తెలియజేశారు.

# ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ, ఉప కులాలకు న్యాయం

**– ఏకసభ్య కమిషన్‌కు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.చెన్నోళ్ల తిరుపాలు విజ్ఞప్తి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ, ఉపకులాలకు న్యాయం జరుగుతుందని సోమవారం జిల్లా కలెక్టరేట్ లో రెవెన్యూ భవనంలో ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రాకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.చెన్నోళ్ల తిరుపాలు మాదిగలతో కలసి వినతిపత్రం అందచేశారు. తిరుపాలు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాల నుంచి ఉమ్మడి రిజర్వేషన్ వల్ల ఎస్సీలలో ఉన్న 59 ఉపకులాలు విద్యా ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాలలో సమాన వాటా కావాలని అనేక పోరాటాలు చేశామన్నారు.ఈ పోరాటాల ఫలితంగా ప్రభుత్వం నియమించిన జస్టిస్ రామచంద్ర రాజ్ కమిషన్ ద్వారా 2000,2004 వరకు ఎస్సీ వర్గీకరణ అమలు జరిగిందని ,ఉషా మెహరా కమిషన్ల వర్గీకరణకు అనుకూలంగా నివేదికలందించాయన్నారు. గత సంవత్సరం ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా ఎస్సీ వర్గీకరణతోనే అన్ని ఉప కులాలకు న్యాయం జరుగుతుందని తీర్పు ఇచ్చింది వెనుకబడిన,అట్టడుగున ఉన్న కులాలకు అందరితో పాటు సమాన అవకాశాలు.కల్పించి ప్రోత్సహించడమే రిజర్వేషన్ల ప్రధాన



ఉద్దేశము కమిషన్ దృష్టికి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ సాలెం రాజు, డా.చెన్నోళ్ళ తిరుపాలు, కో కన్వీనర్ గుంతకల్లు భీమ లింగ, జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి, సింగనమల నియోజకవర్గం ఇన్చార్జి పాండురంగ, భాను, రాప్తాడు నియోజకవర్గం మండల పకీరప్ప, కళ్యాణదుర్గం తాలూకా అధ్యక్షులు కృష్ణబాబు, రాయదుర్గం లింగరాజు, చిత్తూరు తిప్పేస్వామి, కంబదూర్ గంపల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు స్థల పరిశీలన



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : నిరుపేదలు, దిన కూలీలు, వివిధ పనుల నిమిత్తం పట్టణాలకు వచ్చే సాధారణ ప్రజల ఆకలి కొద్దిపాటి సొమ్ముతో తీర్చడానికి కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేపట్టిందని అందులో భాగంగా మండల కేంద్రంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు కు అనువైన స్థలాన్ని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు సోమవారం క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ తెలిపారు. వివిధ ప్రాంతాలకు చెందిన నిరుపేదలు తమ దైనందిన అవసరాలు, ప్రభుత్వ కార్యాలయాలకు, ఉపాధి నిమిత్తం మండల కేంద్రానికి రావడం జరుగుతోందని, ప్రస్తుతం ఒక్క పూట భోజనం చేయాలన్న ఒక్కొక్కరు 100 రూపాయలు పైగా చెల్లించాల్సి వస్తోందన్నారు. వీరిపై పడుతున్న ఆర్థిక భారాన్ని గుర్తించి వాటిని తొలగించాలన్న ఆలోచనతో ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు, సూచనల మేరకు ముదిగుబ్బ లో అన్నా క్యాంటీన్ ఏర్పాటు కు అనువైన స్థలాన్ని సేకరించాలని జిల్లా కలెక్టర్ స్థానిక రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి మధ్య గల ప్రభుత్వ స్థలం లో అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసిన ప్రజలకు అణువుగా ఉంటుందని గుర్తించి ఈ మేరకు నివేదిక పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మంజుల, నాయకులు నారాయణ స్వామి, ఆనంద్, అశోక్, చికెన్ తిరుపాల్, మీసేవ సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వడ్డెర సంఘం నూతన కమిటీ ఎన్నిక..

**– రాష్ట్ర అధ్యక్షులుగా దేవళ్ల మురళి**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాష్ట్ర వడ్డెర సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. సోమవారం వడ్డెర సంఘం రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ల మురళి హాజరై మాట్లాడారు. వడ్డెరలు అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్నారని, వారిని ఎస్టీ జాబితాలో చేరిస్తేనే లబ్ధి చేకూరుతుందన్నారు. అలాగే క్వారీలో 30శాతం వాటాను ఏఎండీ లేకుండా కేటాయించాలని, వడ్డెర్లకు ప్రమాద బీమా రూ.25 లక్షలు కల్పించేవిధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. వడ్డెరలను అన్నిరంగాల్లో ప్రాధాన్యత ఇస్తామని చెప్పినట్లుగా ఎన్నికల్లో హామీని నెరవేర్చే విధంగా ప్రభుత్వంతో సమన్వయం చేస్తామని తెలిపారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ సంక్షేమ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవుళ్ల మురళి, రాష్ట్ర యువజన అధ్యక్షుడు పల్లపు శివయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాము, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచాల శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల పార్వతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెం అంజమ్మ, బెల్లంకొండ శ్రీనివాసులు, దేవళ్ల రమణ, కార్యదర్శులుగా ఆంజనేయులు, మన్నెల మునిస్వామి, దేవళ్ల ఏడుకొండలు, అలుగుల లక్ష్మయ్య, జాయింట్ సెక్రటరీ బత్తుల విజయకుమార్, యువజన కమిటి సభ్యులుగా శివమణి, దేవళ్ల శివలను ఎన్నుకున్నారు. సమావేశంలో ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు కుంచపు వెంకటేశులు, మంజునాథ్, సుధాకర్, వెంకట్రాముడు, లక్ష్మన్న, సుధాకర్, ఉజినప్ప పాల్గొన్నారు.





## ఉచిత వైద్య శిబిరంలో పశువులకు టీకాలు

రాయదుర్గం, మేజర్ న్యూస్: పాడి రైతులను ప్రోత్సహిస్తూ మండలంలోని మల్కాపురం , వద్రహొన్నూరు గ్రామాల్లో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం లో పశువులకు టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఇందులో 85 పశువులకు చికిత్స , 256 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు , 58 దూడలకు నట్టల నివారణ మందులు , 845 గొర్రెలకు బొబ్బ వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. అలాగే ఎదకు రాని పశువులకు , గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వద్రహొన్నూరు సర్పంచ్ అశోక్ , జుంజురాంపల్లి సర్పంచ్ వన్నూరు స్వామి ,యాదవ సంఘం అధ్యక్షుడు తిమ్మారెడ్డి తో పాటు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలం కొండగట్టు పల్లి పంచాయతీ పరిధిలోని మద్దన్నగారి పల్లి, పైపేడు, పాయ గట్టు పల్లి, దేవరగుడిపల్లి, కోటి రెడ్డిపల్లి, పీ. కొట్టాల, చెంచుగారి పల్లి గ్రామాలకు సిసి రోడ్డు మంజూరు కావడం జరిగింది.వాటికి సంబంధించి సోమవారం చినగాని నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ కరణం ప్రభాకర్, క్లస్టర్ ఇన్చార్జి తుమ్మల మనోహర్ నాయుడు, రమేష్ బాబు, బాబి, తుమ్మల సూరి, బిజెపి జిల్లా కార్యదర్శి సోముల ప్రకాష్ నాయుడు, గ్రామ సర్పంచ్ కత్తి పాపయ్య, మండల ఉపాధ్యక్షులు చిన్న గాని కృష్ణ యాదవ్ , పెద్ద శీను, చిన్న శీను, ఆంజనేయులు, వెంకట కృష్ణ ,మోహన్, నరేంద్ర యాదవ్, రమణయ్య, శంకర్ నాయక్ ,మోతీ నాయక్, కొట్టాల కృష్ణ, నాగరాజు, మధు యాదవ్, రామచంద్ర తదితరులు హాజరు కావడం జరిగింది. గ్రామాల అభివృద్ధికి సహాయం చేసినందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు వారు తెలిపారు.

## రైతులపై కక్ష సాధింపు చర్యలు ఆపండి

**- పండ్ల తోటల పెంపకం ఉపాధి బిల్లులు మంజూరు చేయండి..రైతు సుబ్బరాయుడు**

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల పరిధిలోని నాగులగుడ్డం గ్రామానికి చెందిన రైతు సుబ్బరాయుడు తనకున్న పొలంలో ఉపాధిహామి పథకంలో భాగంగా 150 మామిడి మొక్కలను గత నాలుగు నెలలు క్రితం సాగు చేసినట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్ల తోటల పెంపకంలో భాగంగా చెట్ల బిల్లులతో పాటు గుంతలు తీయడానికి, ఎరువులకు,చెట్లకు నీరు పోయడానికి ఉపాధిహామి పథకంలో భాగంగా ప్రభుత్వం బిల్లులు మంజూరు చేస్తుందని తెలియజేశారు.అయితే తనకి ఉపాధి బిల్లులు మంజూరు చేయకుండా అధికారులు కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల వద్దకు వెళితే మీరు ఫలానా పార్టీ వారని మీకు ఫలానా పార్టీ వారు బిల్లులు ఇవ్వకూడదని ఆదేశించారనీ అధికారులు సమాధానం చెబుతున్నారని రైతు సుబ్బరాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు పార్టీలను అంటగడుతూ బిల్లులు మంజూరు చేయకుండా జాప్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.గత 4 నెలల నుండి కాళ్ళు అరిగేలా తిరిగిన అధికారులు స్పందించడంలేదని మీడియా ఎదుట వాపోయారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి బిల్లులు మంజూరు చేయాలని అధికారులను కోరుతున్నట్లు తెలియజేశారు.





# బేడ, బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికెట్లు జారీచేసేలా చొరవ చూపండి

## - ఏకసభ్య కమిషన్‌కు బేడ బూడగ సంక్షేమ సంఘం నాయకుల విజ్ఞప్తి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** బేడ, బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికెట్లు జారీచేసేలా చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఎస్సీ ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్)కు బేడ బుడగ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ నారాయణ, రాష్ట్ర అధ్యక్షులు రాంబాబులు వినతిపత్రం అందచేశారు. వారు మాట్లాడుతూ మా కులాస్థులకు ఎస్సీ సర్టిఫికేట్లు అందేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, బేడ బుడగ జంగాల జాతికి ఎస్సి సర్టిఫికెట్లు అందేలా కృషి చేయాలని కోరారు.కమిషన్ రాజీవ్ రంజన్ సానుకూలంగా స్పందించి బేడ బుడగ జంగాల సమస్యల పైన స్పందిస్తూ మీకు న్యాయం జరిగే విధంగా మా వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకులు తాడకొండ శిరిశాల అంజి,శిరిశాల మల్లీ బలగొల్ల కుళ్లాయప్ప, తాడికొండ పెద్ద ఎల్లయ్య విభూది సుంకన్న తాడికొండ జమ్మన్న సిరవాటి కుళ్లాయప్ప విభూది



పుల్లయ్య ఇప్పి గుల్బర్గా కొండపల్లి గిద్దయ్య విభూది కుళ్లాయప్ప, నాగేంద్ర చిన్న మారన్న రాసుట్టి కుల్లయప్ప మోతి దస్తగిరి తాటికొండ కుల్లాయప్ప శిరిశాల రమేష్ రుద్రాక్షల అంజి,మోతి ఎర్రస్వామి నారాయణస్వామి మాధవ.శిరిశాల పవన్ సిరిగిరి సూరి సిరిగిరి జమ్మయ్య సుధాకర్ మోతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# నల్లాలమ్మ గుడికి రహదారి సౌకర్యం కల్పించాలి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** స్థానిక పాత ఊరి శివారులో కొలువైన నల్లాలమ్మ దేవాలయానికి నిత్యం పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకోవడానికి వస్తుంటారని, దేవాలయానికి వెళ్లడానికి సరియైన రహదారి సౌకర్యం లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం పాత ఊరి నుంచి దేవాలయం సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు, జాతీయ మానవ హక్కుల దక్షిణాది రాష్ట్రాల గౌరవ అధ్యక్షులు వెంకటేష్ చౌదరి సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పల్లె పండగ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో సిసి రోడ్లు ఏర్పాటు చేపట్టడం జరిగిందని అందులో భాగంగా పాత ఊరు నుండి నల్లాలమ్మ దేవాలయం వరకు భక్తుల సౌకర్యార్థం సిసి రోడ్డు నిర్మించాలని వారు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన సిపిఐ నాయకులు, పాత ఊరు శివారు లోని నల్లాలమ్మ దేవాలయానికి సిసి రోడ్డు ఏర్పాటు నిమిత్తం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ లో వినతిపత్రం అందివ్వడానికి వెళ్ళగా, రహదారుల ఏర్పాటు తమకు



సంబంధం లేదని ఎంపీడీవో కార్యాలయంలో అందించాలని రెవెన్యూ అధికారులు తెలపడంతో తాము ఎంపీడీవో కార్యాలయానికి వెళ్ళగా కార్యాలయ పని వేళల్లో సైతం సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఉద్యోగుల నిర్లక్ష్య వైఖరిపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత్యంతరం లేని స్థితిలో తమ వినతి పత్రాన్ని కార్యాలయ సిబ్బందికి అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డిపల్లి నాయుడు, వెంకటరాముడు, రామాంజి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్తెమాలో పాల్గొన్న పరిటాల శ్రీరామ్



తాడిమర్రి . మేజర్ న్యూస్ బీ ముస్లింలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇస్తమా కార్యక్రమం లో తెదేపా ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ సోమవారం నాడు ఇష్టమా కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులతో బాయ్ బాయ్ అంటూ ఆప్యాయంగా అందర్నీ పలకరిస్తూ అందరిని ఆకర్షిస్తూ ఇస్తున్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఆయనను భక్తిశ్రద్ధలతో నమాజ్ కలిసి చదివి ప్రార్థనలు చేశారు ఆయన ముస్లింలతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శివమాల ధరించిన తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర, మేజర్ న్యూస్ :స్థానిక పట్టణంలోని ప్రసిద్ధి చెందిన చంద్రమౌళేశ్వర స్వామి దేవస్థానం వద్ద సోమవారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆలయ ప్రధాన అర్చకులు అయినా రాజప్ప స్వామి ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో శివమాల ధరించారు..అనంతరం వారు ఆలయంలోని చంద్రమౌళేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు మరియు అన్నాభిషేక కార్యక్రమాలను ఆలయ అర్చకులతో నిర్వహించారు.ఈ మాల ధారణ కార్యక్రమం లో ఆలయ అర్చకులు, శివ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి అండగా ఎమ్మెల్యే



రొళ్ల మేజర్ న్యూస్:రొళ్ల మండల పరిధిలో గల టిడి,పల్లి గ్రామానికి చెందిన చంద్రప్ప కొద్దిరోజులుగా బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు వెంటనే స్పందించి చంద్రప్ప చికిత్స నిమిత్తం 25 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ..మా ఈ నిరుపేద కుటుంబానికి సకాలంలో స్పందించి సహాయాన్ని అందించిన ఎమ్మెస్ రాజుకు మరియు టిడిపి నాయకులకు కార్యకర్తలకు మేము ఎప్పటికీ రుణపడి ఉంటామని చంద్రప్ప కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయోస్తు : డిఎస్సీ అభ్యర్థులకు కాలవ దీవెన

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పోటీ పరీక్షల్లో విజేయులై ప్రభుత్వ ఉద్యోగులుగా తిరిగి రావాలని డిఎస్సీ అభ్యర్థులను ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు దీవించారు. ప్రతి ఒక్కరూ వీలైనంత వరకు సమాజానికి ఉపయోగపడాలని సూచించారు. టెట్, డీఎస్సీ అభ్యర్థులకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 74 ఉడేగోళం టెక్స్ టైల్ పార్కులో గత 116 రోజులుగా నిర్వహించిన ఉచిత శిక్షణ తరగతులు సోమవారం ముగిశాయి. రాయదుర్గం పరిసర ప్రాంతాలకు చెందిన 260 మంది అభ్యర్థులు శిక్షణా తరగతులకు హాజరై నిపుణుల పర్యవేక్షణలో తర్ఫీదు పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలోఎమ్మెల్యే కాలవ మాట్లాడుతూ.... రాయదుర్గం లాంటి వెనుకపడ్డ ప్రాంతంలో దూర ప్రాంతాలకు వెళ్లి ప్రత్యేక శిక్షణ తీసుకోవడం వ్యయప్రయాసలతో కూడుకున్న విషయమన్నారు. ఉపాధ్యాయ పోటీ పరీక్షల్లో ఉద్యోగం సాధించాలనే పట్టుదల, ఉత్సాహం ఉన్నా... కుటుంబ సమస్యలు, ఆర్థిక, ఇతరత్రా ఇబ్బందులతో కొందరు అవకాశం కోల్పోతారని భావించి ఉచిత శిక్షణ ఏర్పాటు చేయించామన్నారు. నిపుణులచే ఔత్సాహిక అభ్యర్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన శిక్షణ స్థానికంగా ఇప్పించగలగటం ఎంతో ఆనందానిస్తోందన్నారు. సాధారణంగా రాజకీయ నేతలు ఏర్పాటు చేసే కార్యక్రమాలపై ప్రజల్లో ఓ విధమైన నిర్లక్ష్యభావం ఉంటుందన్నారు. సొంత ప్రచారానికే ఉడతాభక్తి కార్యక్రమాలు పెడతారు మినహా, పెద్దగా ఉపయోగం ఉండదనే ఓ దురాభిప్రాయం నెలకొన్న పరిస్థితుల్లో... ఉచిత శిక్షణకు భారీ ఎత్తున హాజరైన అభ్యర్థులు అలాంటి అభిప్రాయం తప్పని నిరూపించడం హర్షించదగ్గపరిణామమన్నారు. తనపై పూర్తి విశ్వాసం, భరోసాతో శిక్షణ తరగతలకు హాజరై విజయవంతం చేసిన అభ్యర్థులను పేరుపేరునా అభినందించారు. మొట్టమొదటి మెట్టుగా శిక్షణ తీసుకోవడం విజవంతమైందని ఇక పోటీపరీక్షలో నెగ్గడం, ఆ తరువాత ఉద్యోగులుగా బాధ్యతలు తీసుకోవడం రెండో, మూడో మెట్టు మిగిలి ఉందన్నారు. ఇప్పటి వరకు తాను చేయగలిగింది చేయగా, తదుపరి రెండు అంశాలు మీ ప్రతిభ పై ఆధారపడ్డాయన్నారు. ఇప్పటి వరకు ఎంత క్రమశిక్షణతో శిక్షణ పొందారో పోటీ పరీక్షలు పూర్తి అయ్యేవరకు అదే ఉత్సాహం కొనసాగించాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఉద్యోగాలకు ఎంపిక



కావాలనే తన ఆకాంక్ష ను కనీసం యాభై శాతమైనా నెరవేర్చాలని బావిస్తున్నానన్నారు. ఉద్యోగం లో చేరిన తరువాత ఎక్కడ పనిచేసినా బావిభారత పౌరులను తీర్చిదిద్దే గురుతర బాధ్యత మరవద్దని సూచించారు. ముఖ్యంగా తోటివారికి కాస్తా తోడ్పాటు అందిస్తూ సమాజాభివృద్ధికి తోడ్పడాలని తెలియచేశారు. వెనుకపడ్డ ప్రాంతానికి చెందిన వారు భవిషత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే ఎలాంటి సమస్యలు ఎదురవుతాయో మీరంతా ప్రత్యేకంగా అనుభవించారని గుర్తు చేశారు. అలాంటి సమస్యలు రాబోయే తరాలకు ఎదురుకాకుండా మీవంతు సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. సాయమంటే కేవలం డబ్బు మాత్రమే కాదని మాట సాయం కూడా చేయవచ్చారన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు వివిధ కారణాలతో బడి మానేసిన 1426 మంది బాలికలను తిరిగి బడికి వచ్చే విదంగా వారి తల్లితండ్రులను ఒప్పించి చదువులు కొనసాగేలా చేశానని తెలియచేసారు. మీ జీవిత లక్షాన్ని సాధించడానికి తనవంతు సాయం చేయటానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. అందరూ విజేయులై ఉద్యోగులుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్, సర్టిఫికెట్లు అందచేశారు. తనపై విశ్వాసంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చి అభ్యర్థులకు ఎంతో విలువైన విద్య ప్రమాణాలు బోధించిన అధ్యాపకులకు ప్రసంశాపత్రాలు అందచేశారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బండి క్రిష్ణమూర్తి , గ్యాస్ క్రిష్ణ , శివ తో పాటు కోచింగ్ నిర్వహణలో ముఖ్య భూమిక పోషించిన అధ్యాపకులు ఇక్బాల్ , అభ్యర్థులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగానికి విరుద్ధం

### – ఏకసభ్య కమిషన్‌కు మాల సంక్షేమ ఐక్యవేదిక నాయకుల విజ్ఞప్తి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగానికి విరుద్ధమని..వెంటనే విరమించుకోవాలని మాల సంక్షేమ ఐక్య వేదిక అధ్యక్షులు కోట్ల గంగాధర్ అధర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో వన్ మాన్ కమిషన్ రిటైర్డ్ ఐఏఎస్ రాజీవ్ రంజాన్ మిశ్రాకు ఉమ్మడి అనంతపురం జిల్లా లోని దాదాపు గా 30 మాల సంఘాలప్రతినిధులు/ అధ్యక్షులు కలసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణ వద్దని, 2025 కేంద్ర జనాభా లెక్కలు చేసి, 2/3 వంతు పార్లమెంట్ ఆమోదం పొందిన తరువాతనే వర్గీకరణ చేయాలని, అప్పుడు మేము కూడా స్వాగతీస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓబిలేసు, రామన్న, ఆదినారాయణ పాల్గొన్నారు.

## ఆర్డిటి ఆధ్వర్యంలో నూతన పక్కా గృహాల ప్రారంభం..




మడకశిర మేజర్ న్యూస్: మడకశిర మండల పరిధిలో గల వైబిహల్లి గ్రామంలో ఆర్డిటి సమస్త ఆధ్వర్యంలో 37 మంది ఎస్సీ బీసీలకు సొంత నివాస గృహాలు లేకపోవడంతో ఆర్డిటి సంస్థ వారు నూతన పక్క గృహాలను నిర్మించి సోమవారం రోజు ఆర్డిటి సంబంధిత అధికారుల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమంలో స్పెయిన్ దేశస్తులు ఆర్డిటి రీజనల్ డైరెక్టర్ రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన యూత్ క్రికెట్ టోర్నమెంట్

**– విజేతగా నిలిచిన ఫ్రెండ్స్ లెవెన్ జట్టుకు షీల్డ్ ను అందచేసిన మాజీ సర్పంచ్ జైపాల్.**



మడకశిర, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని బుల్లసముద్రం గ్రామంలో యూత్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో ఎనిమిది జట్లు పోటీపాడగా చివరికి సోమవారం ఫైనల్ క్రికెట్ మ్యాచ్ లో ఫ్రెండ్స్ లెవెన్ జట్టు మరియు అంబేద్కర్ జట్టు తలపడ్డాయి. అంబేద్కర్ జట్టుపై ఫ్రెండ్స్ లెవెన్ జట్టు విజయం సాధించి టోర్నమెంట్ లో విజేతగా నిలిచింది.అనంతరం విజేతగా నిలిచిన ఫ్రెండ్స్ లెవెన్ జట్టు కు మాజీ సర్పంచ్ జైపాల్ మరియు కిరణ్, శివన్న కలిసి బహుమతి గా షీల్డ్ ను అందచేశారు.. ఈ కార్యక్రమంలో క్రికెట్ ఆటగాళ్లు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 2025 స్టిక్కర్ క్యాలెండరు ఆవిష్కరణ..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో అమరావతి హాస్పిటల్ సౌజన్యంతో 2025 ఆపస్ స్టికర్ క్యాలెండర్ రూపొందించారు. స్టిక్కర్ క్యాలెండరు ఆవిష్కరణ అమరావతి హాస్పిటల్ ఎండి అయిన టువంటి అంకె ముత్యాలన్న చేత ఆవిష్కరించారు. అమరావతి హాస్పిటల్ నందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఈ హెచ్ ఎస్ కార్డు కింద మెరుగైన నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని అందరూ ఉపయోగించుకోవాలని కోరడం జరిగినది. స్టిక్కర్ క్యాలెండర్ కు సహకరించిన ఎండి కి జిల్లా శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు శివ ప్రసాద్ నాయుడు , జిల్లా కార్యదర్శి రమేష్,,జిల్లా కార్యవర్గ సభ్యులు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు సామాజిక సేవకులు

### – మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు




**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఈనెల 7వ తారీఖున ఆకస్మిక మరణం చెందిన సీనియర్ జర్నలిస్ట్ నందిని దేవప్రసాద్ (జెమిని ప్రసాద్) శరీరం ను స్థానిక మెడికల్ కళాశాల కు వైద్య విద్యార్థుల అంతర్నిర్మాణ శాస్త్ర విజ్ఞానం కొరకు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జర్నలిస్టుల సమక్షంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు, అనాటమీ ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ ఎస్ ఉమామహేశ్వరరావు సమక్షంలో దేహదానం చేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు ఈరోజు జర్నలిస్టులు చల్లా కె నాయుడు, ప్రజాశక్తి రవిచంద్ర లకు దేహదాన ప్రశంస పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ మాణిక్యరావు మాట్లాడుతూ జర్నలిస్టులు సామాజిక సేవకులని, జర్నలిస్టులు ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలను ప్రజలు చేయడంలో స్ఫూర్తిని నింపుతున్నారని, దేహ దానం పట్ల ప్రజల్లో చక్కటి అవగాహన కల్పిస్తున్నారని, తద్వారా వైద్య విద్యార్థుల విజ్ఞానం మరింత మెరుగవుతుందని, మంచి కార్యక్రమాలు చేస్తున్న జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అనటమి ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ ఎస్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.



## ఉప్పరపల్లిలో చీని పంటను పరిశీలించిన ఏకసభ్య కమిషన్ చైర్మన్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.తో కలిసి ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా పర్యటించారు. సోమవారం సాయంత్రం ఉప్పరపల్లి గ్రామంవద్ద ఎస్సీ కులానికి కాశయ్య, బాబయ్య అనే రైతులకు చెందిన చీని పంటను ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం వ్యవస్థను వారు పరిశీలించారు. ఉప్పరపల్లి గ్రామంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఎస్సీ కులానికి చెందిన రైతులు కాశప్ప, బాబయ్యలకు చెందిన పొలంలో ఏపీఎంఐపీ కింద భవిష్య డ్రిప్ ఇరిగేషన్ కంపెనీ ద్వారా ప్రభుత్వం అందించిందని, మాకున్న 1.44 హెక్టార్ల భూమిలో మూడో సంవత్సరం చీని తోటలో అంతర్ పంటగా మెంతి ఆకుకూరను పండించడం జరుగుతున్నదని, తద్వారా అధిక దిగుబడితో, అధిక లాభాలు పొంది మా ఆర్థిక పరిస్థితి గతంలో కంటే మెరుగుపడిందని రైతులు ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్, జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్, జిల్లా కలెక్టర్ లు డ్రిప్పు వినియోగించే పద్ధతిని రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి ఇచ్చిన పథకాలు సరిపోయాయా, ఇంకా ఏదైనా సహాయం కావాలా అని కమిషన్ రైతులను అడిగారు. గ్రామ సచివాలయ వ్యవస్థ, రైతు సేవా కేంద్రంల వ్యవస్థలో చేపడుతున్న పనులను గురించి ఏకసభ్య కమిషన్ ఆరా తీశారు. ఈ వ్యవస్థలో ఈ పంట బుకింగ్, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తదితర పనులు చేపట్టుతున్నామని ఎస్ హెచ్ ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎమ్ఐపి పిడి రఘునాథరెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, హార్టికల్చర్ అధికారి రత్నకుమార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





## బయర్‌స్ కాఫీ క్యాలెండర్ల ఆవిష్కరణ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం డిసిసి అధ్యక్షులు యంయచ్ ఇనాయతుల్లా హిందూపురం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కో ఆర్డినేటర్ యంఇ కిఫాయతుల్లా చేతుల మీదుగా బయర్‌స్ కాఫీ 2025 నూతన క్యాలండర్లు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం కర్నూల్ బయర్' స్ సేల్స్ ఇంచార్జ్ జావద్, లోకల్ డిస్ట్రిబ్యూటర్ శ్రీ నాగ్, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు



శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండల వ్యాప్తంగా వాహనాల తనిఖీలు చేపట్టినట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలియజేశారు. జిల్లా ఎస్పీ జగదీష్,శింగనమల సీఐ కౌలుట్లయ్య ఆదేశాలతో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. శింగనమల మండల కేంద్రం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడివద్ద,మరవకొమ్మ క్రాసులో వాహన తనీఖీలు చేపట్టినట్లు ఆయన తెలియజేశారు. వాహనాల తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించామని తెలియజేశారు. రహదారుల గుండా వెళ్లిన ప్రతీ వాహనాన్ని చెక్ చేసి రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు.ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను పాటించాలని తెలియజేశారు.

## తాడిమర్రిలో ఇస్తెమా



తాడిమర్రి మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని శ్రీ కాశిరెడ్డి నాయన విద్యార్థి అన్నదాన క్షేత్ర సమీపంలో ఇస్తామా వేలాదిమంది ముస్లింలతో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ముస్లింలు ఇతర ప్రాంతాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి వేలాదిమందిగా తరలివచ్చి నమాజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మొదటగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ముస్లిం లు ఒకరినొకరు పరస్పరం పలకరించుకొని ఆలింగనం చేసుకొని నమాజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మత గురువులు ఇస్లాం మత విశిష్టతను ఇస్లాం మత పట్టణంలో ముస్లిం లకు వివరించారు అదేవిధంగా ముస్లిం లు ఎలా నిత్య జీవితంలో వారి ప్రవర్తన తీరు నడవడిక అల్లా చెప్పిన విధంగా నడుచుకోవాలని కురాన్ మనకు తెలియజేస్తుందని ప్రతి ముస్లిం ఇస్లాం మతం యొక్క విలువలను అలవర్చుకొని మెరుగైన జీవితాన్ని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్లిం లు ముత్తవల్లి లో ముస్లిం పాల్గొన్నారు.

## రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ఈసీ మెంబర్ గా సాకే శివ శంకర్ నియామకం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ఈసీ మెంబర్ గా అనంతపురం కు చెందిన సాకే శివశంకర్ నియమితులయ్యారు. విశాఖపట్నంలో ఆదివారం రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్షుడిగా యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ రాజు, కోశాధికారిగా డా. రుద్రా రెడ్డి ఎంపికయ్యారు. ఈ. సి. మెంబర్ గా అనంతపురం జిల్లా హ్యాండ్ బాల్ సంగ కార్యదర్శికీ ఈ అవకాశం దక్కింది.జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ సభ్యులందరూ సాకే శివ శంకర్ కు శుభకాంక్షలు తెలియజేశారు.

# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో దేహదానం



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో కట్టకింద పల్లి, ప్రభాకర్ చౌదరి కాలనీ కి చెందినా నీలం శంకర్ రెడ్డి మృతదేహాన్ని వైద్య విద్యార్థులు పరీక్షల నిమిత్తమై అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలకు మృతదేహాన్ని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అతని ఎన్.లక్ష్మి అందచేసారు. వివరాల్లోకి వెళితే అనంతపురం రూరల్ ప్రభాకర్ చౌదరి కాలనీ కి చెందినా నీలం శంకర్ రెడ్డి (60 సంవత్సరాలు) దంపతులకు పిల్లలు ఎవరు లేరు బెల్దరిగా పని చేస్తూ జీవితం కొనసాగిస్తున్నాడు. అనారోగ్యంతో కడుపు నొప్పి భాధ పడుతూ ప్రభుత్వ ఆసుపత్రి లో జనవరి 8వ తేది చేర్పించగా చికిత్స పొందుతూ నిన్న (19వ తేది) రాత్రి 11గం.ల సమయంలో మృతి చెందగా మహా ప్రస్థానం వాహనం ద్వార వారి స్వగృహానికి చేర్చారు. ఈ ఉదయం అంతిమ సంస్కారాలు నిర్వహించుటకు స్థానికులు సమాచారం ఇవ్వగా అక్కడికి చేరుకొని మృతి దేహాన్ని పరిశీలించి వైద్య విద్యార్థుల కొరకు ప్రభుత్వ వైద్య కళాశాలకు మృత దేహాన్ని అప్పచేప్త బాగుటుందని ఆయన భార్య లక్ష్మి ని ఒప్పించి సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసి డా.ఎస్. మాణిక్య రావు, అడిషనల్ డి.ఎం.ఇ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డా శంకర్ నాయక్ ఫోరెన్సిక్ హెచ్.ఓ.డి మరియు డా.ఉమా మహేశ్వర రావు, అనాటమీ డిపార్టుమెంటు హెచ్.ఓ.డి లకు సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్, మృతిని భార్య లక్ష్మి అధికార లాంచనాలు పూర్తి చేసి అందచేసారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రశంస పత్రాన్ని సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కి అందచేసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అవయవదానం, దేహదానం పై ప్రజలలో



అవగాహనా పెంచాలని కాల్చడం, పూడ్చడం వలన ప్రయోజనం ఉండదని దేహాన్ని ప్రభుత్వ వైద్య కళాశాలకు అందిస్తే ఎంతో మంది వైద్య విద్యార్థులకు పరిక్షలకు ఉపయోగపడుతుందని ఇప్పటి వరకు సాయి ట్రస్ట్ ద్వార 9 మంది పార్థివ శరీరాలను వైద్య కళాశాలకు అందించారని వందలాది మందితో మరణాంతరం నేత్రదానం చేపించారని అంతే కాకుండా ఎంతో మంది అనాథలకు అంతిమసంస్కారాలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. సాయి ట్రస్ట్ సేవలు అభినందనీయమని ఆయన కొనియడరు. ఈ కార్యక్రమం లో బబ్లూ, సాయి ట్రస్ట్ సభ్యులు నారాయణ నాయక్,వైద్య కళాశాల సిబ్బంది, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

### కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ సొమ్మును చెల్లించని

# కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలి

**– ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నాలో ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జే రాజారెడ్డి**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కార్మికుల విభాగంలో పనిచేసే శానిటేషన్, సెక్యూరిటీ గార్డుల సమస్య లు పరిష్కరించాలని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్లో జేసీ కు వినతిపత్రం అందజేశారు. ముఖ్య అతిథులుగా ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ జే. రాజారెడ్డి హాజరై మాట్లాడుతూ మెడికల్ శానిటేషన్, సెక్యూరిటీ గార్డుల ఈపీఎఫ్, ఈ ఎస్ ఐ లు చెల్లించకుండా కార్మికులను మోసం చేస్తున్న కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టి,వారి డిపాజిట్ లను నిలుపుదల చేయాలన్నారు . 4 నెలలుగా జీతాలు పెండింగ్ లొ ఉన్నాయని, ఏ విధంగా విధంగా పనిచేస్తారని కాంట్రాక్టర్లను వైద్య అధికారులను ప్రశ్నించారు. కార్మికులను ఒకవైపు మోసం చేస్తూ, వారి శ్రమను దోపిడీ చేస్తూ వారికి జీతాలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్న కాంట్రాక్టర్లు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. తక్షణమే ఈపీఎఫ్,ఈఎస్ఐ కార్మికుల ఖాతాల్లో జమ చేయాలి.కనీస వేతనం 26,000 ఇవ్వాలి.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులందరును పర్మినెంట్ చేస్తానని ఆరోజు హామీ ఇచ్చారు ఈరోజు ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.పని ఒత్తిడి తగ్గించాలి. ప్రభుత్వాలు ఇప్పటికైనా కార్మికుల పైన కాకమ్మ కబుర్లు చెప్పడం ఆపి



కార్మికులు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ శానిటేషన్ సెక్యూరిటీ గార్డులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మా ఉద్యమం ఆగదని,దశల వారీగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్.రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి వి.కృష్ణుడు, ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మనోహర్,నగర అధ్యక్షులు జి.చిరంజీవి,వెంకటేష్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ నల్లమ్మ, నాయకులు ప్రశాంత్, భార్గవి, శోభారాణి, హమీద, మంజుల, ధనలక్ష్మి, వన్నూరు సాహెబ్, స్వరూప, నారప్ప తదితరులు పాల్గొన్నారు.

## పేదలు నివాసం ఉంటున్న కాలనీలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి : సిపిఐ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలంలో పేదలు నివాసం ఉంటున్న సోమల దొడ్డి గ్రామపంచాయతీలోని సిపిఐ కాలనీకి, కక్కలపల్లి గ్రామపంచాయతీలోని ఐజి నగర్, అక్కంపల్లి పంచాయతీలోని సదాశివన్ కాలనీకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సోమవారం అనంతపురం తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ యోగేంద్ర ప్రసాద్ కు సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ రూరల్ మండల పరిధిలోని కాలనీలు అనేక సంవత్సరాలుగా ఇల్లు లేని నిరుపేదలందరూ ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని, గతంలో అనేకసార్లు అనంతపురం జిల్లా కలెక్టర్,ఆర్డీవో, అనంతపురం రూరల్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది కానీ ఎంతవరకు పట్టాలి ఇవ్వలేదని తెలిపారు. ఈ నెల 17 తారీఖున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర క్యాబినెట్ 2019 నుంచి ప్రభుత్వ భూమిలో నివాసం ఉన్న



పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇంటి పట్టాలు రెగ్యులర్ చేయాలని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని, పైన తెలిపిన మండల పరిధిలోని కాలనీలకు ఇంటి పట్టాలు మంజూరు చేసి పేద ప్రజల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గ సహాయ కార్యదర్శి శ్రీకాంత్ ,రూరల్ మండల కార్యదర్శి ఎం రమేష్, సహాయ కార్యదర్శి. జి నరేష్ , నాయకులు అక్కులన్న,పాండు విజయ్. కుళ్లాయప్ప, గోవిందు, మన్నేల వెంకటరాముడు, నరసింహులు, మహేష్. రామాంజనేయులు, తిరుపాల్ నాయక్, శాఖ కార్యదర్శిలు. సహాయ కార్యదర్శులు. తదితరులు పాల్గొన్నారు.